Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 154, పేజీలు - 08

శనివారం, ఆగష్టు 26, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

## బీఆర్ఎస్‌లో చేరికలకు ఫుల్‌స్టాప్

### - బీఆర్ఎస్ పార్టీ నుండే జంపింగ్ జపాంగ్.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో మొన్నటి వరకు అధికార బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా ఎదిగింది బీజేపీ. దీంతో రెండు పార్టీల మధ్య నువ్వా నేనా అన్నట్లుగా మాటల యుద్ధం దర్యాప్తు సంస్థలతో విచారణలు సాగాయి. కర్ణాటక ఫలితాలతో ఒక్కసారిగా పరిస్థితి మారిపోయింది. బీజేపీ గ్రాఫ్ వేగంగా పడిపోతూ వస్తోంది. అదే సమయంలో బీజేపీ స్థానాన్ని కాంగ్రెస్ ఆక్రమిస్తోంది. అధికార బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా ఎదుగుతోంది. దీంతో కేసీఆర్, బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇప్పుడు కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తున్నారు.

**కాంగ్రెస్‌ను చీల్చే యత్నం**

ఇదిలా ఉంటే తెలంగాణలో కాంగ్రెస్ పుంజుకోవడాన్ని గుర్తించిన సీఎం కేసీఆర్ ఆ పార్టీని కూడా దెబ్బతీయాలని భావించారు. ఈమేరకు కాంగ్రెస్‌కు చెందిన కీలక నేతలను బీఆర్ఎస్‌లోకి లాగేందుకు యత్నించారు. అయితే కాంగ్రెస్ పుంజుకుంటుండడం ప్రస్తుత పరిస్థితిలో బీఆర్ఎస్‌లో చేరితే సర్దుబాటుకు సమయం పట్టవచ్చన్న భావనలో కాంగ్రెస్ నేతలు పడ్డారు. దీంతో కేసీఆర్ ఆశించింది జరుగలేదు.

**115 నియోజకవర్గాలకు అభ్యర్థుల ప్రకటన**

కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌లో చేరికలపై తర్జనభర్జన పడుతున్న సమయంలోనే గులాబీ బాస్ బీఆర్ఎస్ అభ్యర్థుల ఫస్ట్ లిస్ట్ ప్రకటించారు. ఏకంగా 115 స్థానాలకు ఎమ్మెల్యే అభ్యర్థులను ఖరారు చేశారు. కేవలం 7 స్థానాలు మినహా మిగతా అందరినీ పాతవారికే టికెట్ ఇచ్చారు. దీంతో బీఆర్ఎస్‌లోకి రావాలని ఆలోచన చేసిన నేతలు కూడా దానిని విరమించుకున్నారు. అభ్యర్థుల జాబితా ప్రకటనతో బీఆర్ఎస్ చేరికలకు ఫుల్‌స్టాప్ పెట్టినట్లయింది.

**ఇక బీఆర్ఎస్ నుంచే వలసలు**

ఇదిలా ఉంటే బీఆర్ఎస్ టికెట్‌పై ఎన్నో ఆశలు పెట్టుకుని ఆ పార్టీలో చేరిన బీజేపీ, కాంగ్రెస్ నేతలు టికెట్ రాకపోవడంతో మళ్లీ పక్క చూపులు చూస్తున్నారు. సొంత గూటికి వెళ్దామా మరో పార్టీలో చేరదామా వేచి చూద్దామా అని తర్జన భర్జన పడుతున్నారు. ప్రస్తుతం బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక పనిలో నిమగ్నమయ్యాయి. ఈ తరుణంలో బీఆర్ఎస్ నుంచే ఆ రెండు పార్టీల్లోకి వలసలు కొనసాగే అవకాశం కనిపిస్తోంది. బీఆర్ఎస్‌లో ఇక టికెట్ రాదనే విషయం స్పష్టమైనందున ఆశావహులు ఇప్పుడు కాంగ్రెస్, బీజేపీతో మంతనాలు జరుపుతున్నారు. టికెట్ హామీ లభిస్తే వెంటనే పార్టీ మారేందుకు సిద్ధమవుతున్నారు.

6లో ▶

## ఆ తప్పిదమే కారణం

- ఒడిశా రైలు దుర్ఘటనకు సంబంధించి సీబీఐ కీలక వ్యాఖ్యలు
- ఆ కారణంగానే ప్రమాదం చోటు చేసుకుందని వెల్లడి
- 3 రైళ్లు ఢీకొన్న ఘటనలో దాదాపు 300 మంది దుర్మరణం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** జూన్ 2 వ తేదీ ఒడిశాలోని బాలేశ్వర్ సమీపంలో జరిగిన అత్యంత ఘోర రైలు దుర్ఘటన దాదాపు 300 మందిని బలి తీసుకుంది. అయితే ఈ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై కేంద్ర దర్యాప్తు సంస్థ - సీబీఐ దర్యాప్తు చేస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా సీబీఐ అధికారులు రైలు దుర్ఘటనపై కీలక విషయాలు వెల్లడించింది. రైలు ప్రమాదానికి అనుమతులు లేని మరమ్మతులే కారణమని సీబీఐ పేర్కొంది. ఈ ఘోర ప్రమాదానికి సంబంధించి ఇప్పటివరకు సీబీఐ ముగ్గురిని అరెస్ట్ చేసింది. అయితే అందులోని ఒక వ్యక్తి తనకు బెయిల్ కావాలని కోర్టులో పిటిషన్ వేయగా.. దానికి సంబంధించి శుక్రవారం వాదనలు జరిగాయి. ఈ క్రమంలోనే సీబీఐ ఈ వ్యాఖ్యలు చేసింది. అనుమతులు లేని మరమ్మతులు చేపట్టడమే ఒడిశా రైలు దుర్ఘటనకు కారణమని సీబీఐ కోర్టుకు తెలిపింది. ఉన్నతాధికారుల నుంచి సరైన అనుమతులు తీసుకోకుండానే.. సీనియర్ సెక్షన్ ఇంజినీర్

6లో ▶



## ప్రపంచ స్థాయి ఉన్నత విద్యను గిరిజనులకు అందిస్తున్నాం

- కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి శంకుస్థాపన
- సీఎం జగన్, కేంద్రమంత్రితో కలిసి పాల్గొన్నారు
- 561.88 ఎకరాల్లో, రూ. 834 కోట్లతో వర్సిటీ ఏర్పాటు

**విజయనగరం (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విజయనగరం జిల్లాలో పర్యటించారు. మెంటాడ, దత్తిరాజేరు మండలాల్లో 561.88 ఎకరాల్లో, రూ. 834 కోట్లతో ఏర్పాటు చేస్తున్న కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి సీఎం వైఎస్ జగన్, కేంద్రమంత్రితో కలిసి శంకుస్థాపన చేశారు. ప్రధాని మోదీ, సీఎం జగన్ చొరవతో గిరిజన వర్సిటీ సాధ్యమైంది అన్నారు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్. రూ. 2వేల కోట్లతో గిరిజన ప్రాంతంలోనే వర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాయ్‌పూర్ నుంచి విశాఖ వరకు ఆరులైన్ల రోడ్డు ఏర్పాటవుతోందని.. పేదల గృహాల కోసం కేంద్రం రూ.లక్షా 20వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా అందరం కలిసి పనిచేస్తున్నామన్నారు కేంద్రమంత్రి. మాతృ భాషలకు కేంద్రం అత్యంత ప్రాధాన్యత

6లో ▶

## జగన్‌కు 48 గంటల టైం

### - ఇసుక దోపిడీపై సమాధానం చెప్పాలని డిమాండ్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో సీఎం జగన్ సీఎం జగన్ ఏకంగా రూ.40వేల కోట్ల ఇసుక దోపిడీకి పాల్పడినట్లు టీడీపీ అధినేత చంద్రబాబు సంచలన ఆరోపణలు చేశారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి తీవ్ర ఆరోపమలు చేశారు. 2022 నుంచి పూర్తిగా వైకాపా నేతలకే ఇసుక దందా అప్పగించారని విమర్శించారు. ఇసుకలో వాటాల కోసం విచ్చలవిడిగా వ్యవహరించారు. నిబంధనలు ఉల్లంఘించారు వ్యవస్థలను

6లో ▶

## అంతలోనే ఎంతమార్పు

### - సచివాలయానికి గవర్నర్ తమిళిసై

- ప్రార్థనా మందిరాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన గవర్నర్ తమిళిసై
- ఒక్కో అంతస్తు చూపించి వివరించిన కేసీఆర్
- సచివాలయాన్ని పరిశీలించి బాగుందని ప్రశంస
- శాలువా కప్పి సత్కరించిన ముఖ్యమంత్రి కేసీఆర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గత కొద్దినెలలుగా ఉప్పు నిప్పులా వ్యవహరిస్తున్న తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్, సీఎం కేసీఆర్‌లు చాలా కలివిడిగా కనిపించారు. తెలంగాణ సచివాలయం ప్రాంగణంలో ప్రార్థన మందిరాల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో వీరిద్దరూ పాల్గొన్నారు. తెలంగాణ సచివాలయం నిర్మాణం సమయంలో ఇక్కడ ఉన్న నల్లపోచమ్మ ఆలయం, మసీదు, చర్చిలను తొలగించారు. నూతన సచివాలయంలో ఈ మూడు ప్రార్థన మందిరాలను నిర్మించింది ప్రభుత్వం. సచివాలయానికి నైరుతి దిశలో నల్ల పోచమ్మ ఆలయాన్ని నిర్మించారు. ఈ ఆలయంతో పాటు గణపతి, ఆంజనేయస్వామి, సుబ్రమణ్యస్వామి ఆలయాలను కూడా నిర్మించారు. గతంలో

6లో ▶

## కాంగ్రెస్ టిక్కెట్లకు ముగిసిన గడువు

### - దరఖాస్తుకు దూరంగా కొందరు సీనియర్లు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** త్వరలో జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఆశావహుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. మాజీ , ప్రస్తుత ఎమ్మెల్యేలు, ఎంపీలు, సీనియర్ నేతలు టికెట్ కోసం పోటెత్తారు. వచ్చి పోయేవారితో గత కొన్నిరోజులుగా గాంధీ భవన్ కళకళలాడుతోంది. శుక్రవారం చివరి రోజు కావడంతో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. దాదాపు 1000 మంది టికెట్ల కోసం దరఖాస్తు చేసుకోగా సీనియర్ నేతలు సైలెంట్‌గా వున్నారు. వీరిలో వీ హనుమంతరావు, నాగం జనార్దన్ రెడ్డి, కొండా మురళి, జానారెడ్డి, గీతారెడ్డి, రేణుకా చౌదరి తదితరులు వున్నారు. అయితే వీరిలో కొందరిని అధిష్టానం లోక్‌సభకు పంపే అవకాశాలు వుండటంతో వారు సైలెంట్‌గా వున్నారన్న ప్రచారం జరుగుతోంది. మిగిలినవారు మాత్రం ఒక

6లో ▶

## వామపక్షాల దారెటు.?

### - ఒంటిగానే బరిలోకి దిగుతాయా



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలుగు రాష్ట్రాల్లో ఒకప్పుడు వామపక్షాల ప్రాబల్యం ఎక్కువగా ఉండేది. కానీ రాను రాను వారి బలం తగ్గుతూ వస్తుంది. ముఖ్యంగా తెలంగాణ వచ్చిన తర్వాత వామపక్షాలు మరింత బలహీన పడ్డాయి. తెలంగాణలో సీపీఎం, సీపీఐ బలం తగ్గుతూ వస్తోంది. ఒకప్పుడు ప్రధాన పార్టీలు సీపీఎం, సీపీఐతో పొత్తులు పెట్టుకోడానికి ముందుకు వచ్చేవి. కానీ ప్రస్తుతం అలాంటి పరిస్థితి కనిపించడంలేదు. ఒంటరిగా పోటీ చేస్తే సీటు గెలిచేంతా సత్తా ఆ పార్టీల్లో లేదని మిగతా పార్టీల నేతలు చెబుతున్నారు. వచ్చే ఎన్నికల్లో సీపీఎం, సీపీఐతో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటుందని అందరూ భావించారు. అటు సీపీఎం, సీపీఐ నేతలు బీఆర్ఎస్ పై భారీగా ఆశలు పెట్టుకున్నాయి. కానీ బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ 115 మంది ఇప్పటికే జాబితా ప్రకటించారు. దీంతో వామపక్షాలు

6లో ▶

## తుమ్మల నాగేశ్వరరావు కన్నీటి పర్యంతం

- ఎన్నికల బరిలో దిగుతానన్న తుమ్మల
- పార్టీ మార్పుపై ఇవ్వని క్లారిటీ



**హైదరాబాద్ / ఖమ్మం (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్‌లో టికెట్ల ప్రకటన పొలిటకల్ హీట్ పెంచింది. టికెట్ రాకపోవడంతో పలువురు నేతలు అసంతృప్తితో ఉన్నారు. కొందరు పార్టీలో కొనసాగుతామని ప్రకటిస్తే మరికొందరు అనుచరులతో చర్చిస్తున్నారు. ఈ క్రమంలో ఖమ్మం జిల్లాలో తుమ్మల నాగేశ్వరరావు నిర్ణయం ఏంటన్నది ఆసక్తికరంగా మారింది. ఆయన హైదరాబాద్ నుంచి ఖమ్మంకు వెళ్లారు. ఖమ్మంకు వెళ్లే ముందు ఆయన కేడర్, అనుచరుల్ని చూసి బాగోద్వేగానికి లోనయ్యారు కంటతడి పెట్టుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రకటన తర్వాత పాలేరు టికెట్ రాకపోవడంతో తుమ్మల వర్గం తీవ్ర అసంతృప్తితో ఉంది. త్వరలో జరగనున్న తెలంగాణ ఎన్నికల బరిలో దిగుతానని స్పష్టం

6లో ▶

## అక్టోబరులోనే అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్.?

### - మూడు నెలల్లో ప్రక్రియ పూర్తి.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించేందుకు కేంద్రం ఎన్నికల సంఘం రెడీ అవుతోంది. రాజస్థాన్, చత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్ తోపాటు తెలంగాణ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. ఆ మూడు రాష్ట్రాలతో పాటు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను పూర్తి చేయాలన్న లక్ష్యంతో పని చేస్తోంది కేంద్ర ఎన్నికల సంఘం. తెలంగాణ అసెంబ్లీ పదవీ కాలం జనవరితో ముగియనుంది. తెలంగాణతోపాటు మిగిలిన నాలుగు రాష్ట్రాలకు ఒకే దఫా షెడ్యూలును ప్రకటించేందుకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది.అక్టోబరు రెండో వారంలోగా షెడ్యూల్‌ను ప్రకటించడానికి కసరత్తు మొదలు పెట్టింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ ఆధ్వర్యంలో ముగ్గురు

6లో ▶

## మరణ వాంగ్మూలంపై సుప్రీం సంచలనం

### - ప్రతిసారీ చెల్లదిక



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** హత్య కేసుల్లో మరణం వాంగ్మూలం ఆధారంగా దోషుల్ని నిర్ధారించడం దశాబ్దాలుగా మన దేశంలో కొనసాగుతోంది. అయితే ప్రతీ సందర్భంలోనూ మరణ వాంగ్మూలాల ఆధారంగా దోషుల్ని నిర్ధారించాలా లేక ఇందులో ఏదైనా మినహాయింపు ఉంటుందా అన్న అంశంపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతిసారీ మరణ వాంగ్మూలం దోషిత్వం నిర్ధారణకు ఆధారంగా చెల్లదని తేల్చిచెప్పేసింది. దీంతో ఇప్పటివరకూ ఉన్న ఈ అపోహకు చెక్ పెట్టినట్లయింది. హత్యకు గురైన బాధితురాలి మరణ ప్రకటనలే నిందితుడిని దోషిగా నిర్ధారించడానికి ఏకైక ఆధారం కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 2014లో ముగ్గురి హత్య కేసులో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఓ వ్యక్తిని దోషిగా నిర్ధారించి మరణశిక్ష విధించారు. మరణిస్తూ ఇచ్చిన డిక్లరేషన్‌లపై ఆధారపడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సుప్రీంకోర్టు

6లో ▶

## జగన్ ది హాలీడేల ప్రభుత్వం

- ఉమ్మడి కృష్ణా జిల్లాలో నారా లోకేశ్ యువగళం పాదయాత్ర
- నూజివీడులో మామిడి రైతులతో ముఖాముఖి
- కేంద్రం చేపట్టిన జాతీయ ప్రాజెక్టులు ఆలస్యం అయ్యాయన్న లోకేశ్
- అందుకే పోలవరాన్ని రాష్ట్రం చేపట్టిందని వెల్లడి
- జగన్ ది మురికి కాలువ రేంజ్ అంటూ విమర్శలు



**నూజివీడు (ప్రశ్న న్యూస్)** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర నూజివీడు అసెంబ్లీ నియోజకవర్గంలో కొనసాగుతోంది. 194వ రోజు మీర్జాపురం నుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్రకు విశేష స్పందన లభించింది. కాగా, నూజివీడు శివార్లలో యువగళం పాదయాత్రపై కొందరు వ్యక్తులు రాళ్ల

6లో ▶

## గడపగడపకు కాంగ్రెస్ రామడుగు
# ప్రాజెక్టులో అరికెలా నర్సారెడ్డి



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా దర్పల్లి మండల ప్రాజెక్ట్ రామడుగు గ్రామము లో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో గ్రామస్తులను పలు విషయాలు అడిగి తెలుసుకుంటు ఇందులో భాగంగా ఆయన వృద్ధులను, పెన్షన్ తీసుకుంటున్న వారిని, బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు వారి కి వివరిస్తున్నారు మీడియాతో మాట్లాడుతూ ఏ ఒక్కరిని కదిలించినా అధికార పార్టీని తరిమికొడతాం అంటున్నరూ ఎలక్షన్లలో చెప్పిన వాగ్దానాలు ఇంతవరకు అమలుపరచలేదు ఇక ఓట్ల కోసం వస్తే తరిమికోడుతమని అంటున్నారని ఆయన అన్నారు వచ్చే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేయండి మేము వచ్చిన తర్వాత గ్యాస్ సిలిండర్ 500 కే ఇస్తాం, పెన్షన్ నాలుగు వేలు ఇస్తాం, రుణమాఫీ 2 లక్షల ఏకకాలంలో ఇస్తాం, ప్రాజెక్టును కట్టిందిమేమే ఆయకట్టు విస్తీర్ణం పెంచింది మేమే రెండు మూడు నెలలు ఒపికపట్టండి వచ్చే ప్రభుత్వం కాంగ్రెస్ అన్ని పథకాలు అమలు పరుస్తాం ఈ కార్యక్రమంలో అరికెల నర్సిరెడ్డి ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు, ఆనంద్ రామడుగు, తదితరులు పాల్గొన్నారు.

## పాడి కౌశిక్ రెడ్డికి వార్నింగ్ ఇచ్చిన దుర్గం శ్రీనాథ్ గౌడ్



దమ్మాయిగూడ (ప్రశ్న న్యూస్) పాడి కౌశిక్ రెడ్డికి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని మైనంపల్లి హనుమంతరావుని విమర్శించే స్థాయి నీది కాదు అని దుర్గం శ్రీనాథ్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హనుమంతరావు గెలిచిన మెజార్టీ కి ఆయనకు మంత్రి పదవి ఇవ్వకపోగా ఈరోజు వాస్తవాలు మాట్లాడినందుకు ఆయన పట్ల కొంతమంది బీఆర్ఎస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మైనంపల్లి హనుమంతరావు ఏ పార్టీ నుండి అయిన ఇండిపెండెంట్ గా అయిన నిలబడితే గెలవడం తధ్యమన్నారు. ఘోరంగా ఓటమిపాలైన నీవు మైనంపల్లి కోసం మాట్లాడడం మానుకోవాలని లేకపోతే మైనంపల్లి హనుమంతరావు అభిమానులు నీకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు




జగిత్యాల్ (ప్రశ్న న్యూస్) జగిత్యాల్ పట్టణంలో నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఎంపీ అరవింద్ 48వ బర్తే సందర్భంగా 48 కేజీల కేక్ కట్ చేసిన బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఫౌండేషన్ స్థాపించి ఎంతోమంది నిరుపేద చిన్నారులకు కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్నారు అని అదేవిధంగా కార్యకర్తల సహాయ నిధి కింద బూత్ స్థాయి కార్యకర్తలకు కూడా తన వంతు సహాయాన్ని అందిస్తున్నారు ఇలాంటి మహా నాయకుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విధుల్లో అలసత్వం వహిస్తే కఠినచర్యలు
**-గూడూరు డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి**



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు జవాబుదారీ గా పని చేస్తూ వారి మన్ననలు పొందే లాగా పని చేయడం పోలీసు ప్రధాన లక్ష్యం అని గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి అన్నారు.ప్రతిరోజు పోలీస్ స్టేషను పరిశుభ్రం గా ఉంచాలని,పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదిదారుల తో మర్యాదపుర్వకంగా వుంటూ వారి సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించాలని,ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు.పోలీసులు ప్రజలకు జవాబుదారీగా పని చేస్తూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ కి వచ్చే ప్రతి పిటిషన్ ను ఆన్లైన్లో నమోదు చేయాలని, బాధితుల నుండి వచ్చే ఫిర్యాదులు పెండింగ్ లో ఉంచరాదని సూచించారు.సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని సూచించారు.పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని,ప్రతిరోజు వారిని తనిఖీ చేయాలని సూచించారు.ప్రతి పెండింగ్ కేసును త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఆధునిక కాలంలో ఆండ్రాయిడ్ ఫోన్ల వాడకం వలన అమ్మాయిలకు ఆన్లైన్ లో ద్వారా వేధింపులు ఎక్కువ గా జరుగుతున్నాయి అని అన్నారు.పోలీసులు విధి నిర్వహణలో అలసత్వం, నిర్లక్ష్యం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి హెచ్చరించారు. విధుల పట్ల నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ.నేరస్థులకు శిక్షపడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించినా,, పని తీరు మెరుగుపర్చుకోకున్నా చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసులుఅంటే ఓ నమ్మకమని.నమ్ముకున్న ప్రజలకు మనం అన్నివేళలా మంచి చేయాలని సూచించారు. పోలీసులు విధుల్లోసమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల భద్రత పోలీసుల బాధ్యత అని డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి.పేర్కొన్నారు.మహిళల రక్షణ కోసం బాలికలు, మహిళల రక్షణకు ప్రభుత్వం ఎన్నో చట్టాలను తీసుకువచ్చిందని వివరించారు. ఎవరైనా వేధింపులకు గురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని, నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. యువత తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదువులు కొనసాగించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. సోషల్ మీడియాలో గుర్తుతెలియని వారితో చాటింగ్ చేయవద్దని, ఇతరులు పెట్టే మెస్సేజ్‌లకు స్పందించవద్దని సూచించారు. ఆన్‌లైన్ వేధింపులు, బ్లాక్ మెయిల్ చేయడంవంటి ఘటనలపై ప్రత్యేక దృష్టి సారించి, అడ్డుకట్టవేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

# ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**- ఆధ్యాత్మిక భావంతో మెలగాలి - ఆర్డీవో కిరణ్ కుమార్**
**- ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీవో - ప్రజలు, రైతులు ,సంతోషంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్డీవో**





**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** గూడూరు నియోజకవర్గ ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని ఆధ్యాత్మిక భావంతో మెలగాలనిప్రజలంతా ఆధ్యాత్మిక భావం కలిగి పరస్పర సేవా దృక్పథంతో జీవనం సాగించాలనిగూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ అన్నారు.గూడూరురెండవ పట్టణ పరిధిలోని ఎగువవీరారెడ్డిపల్లి ప్రాంతంలో వెలసియున్న శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో వరలక్ష్మి వ్రతం సందర్భంగా గూడూరు నియోజకవర్గ ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ బిక్షంగా ఉండాలని ఆధ్యాత్మిక భావంతో మెలగాలని శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో రైతన్నలు సంతోషంగా వర్ధిల్లాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కిరణ్ కుమార్ పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆర్డీవో కిరణ్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు.అమ్మవారి ఆలయంలో ప్రదక్షిణలు చేశారు.ఆలయ ప్రాంగణంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులకు ఆయన చేతుల మీదుగా స్వయంగా వడ్డించారు.ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అందరూ ఆధ్యాత్మిక భావంతో మెలగాలని ఈ సందర్భంగా ఆర్డీవో కిరణ్ కుమార్.ప్రజలకు వరలక్ష్మి వ్రతం శుభాకాంక్షలు తెలియజేశారు.. ఆనంతరం ఆలయ కమిటీ సభ్యుడు, వైసిపి నాయకులు దుగ్గన వినీష్ యాదవ్ మాట్లాడుతూ. అమ్మవారి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆర్డిఓ కిరణ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఆయన కుటుంబం అష్టైశ్వర్యాలతో , సిరి సంపదలతో ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.. గూడూరు డివిజన్ లో ఆర్డీవో కిరణ్ కుమార్ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఎన్నో ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపారని, పేదల మన్ననలు పొందుతున్నారని ఆయన కొనియాడారు.పేదవాని కష్టం చూసి చలించిపోయే మనసున్న ఆర్డీవో కిరణ్ కుమార్ ఇంకా మరెన్నో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుడు, వైసీపీ నాయకులు దుగ్గన వినీష్ యాదవ్ ఆకాంక్షించారు.ప్రజలందరికీ వరలక్ష్మీ వ్రతం శుభాకాంక్షలు తెలియజేశారు.భక్తుల కొంగుబంగారంగా.. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా శ్రీ మహాలక్ష్మి అమ్మ వారి ఆలయం ఎంతో ప్రసిద్ధి పొందింది.. ఈ నేపద్యంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా గూడూరు పట్టణం మరియు పరిసర గ్రామాల నుండి సైతం మహాలక్ష్మీ అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు..అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదాలను స్వీకరించారు..

ఈ శ్రావణ మాసంలో అమ్మవారికి క్రమం తప్పకుండా అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.. నేడు జరిగిన శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పూజా కార్యక్రమాల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు..ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మ కర్తలుదుగ్గన వీనేష్ యాదవ్ కుమార్ , నాలాగాలావెంకటేశ్వర్లు, ఎన్ .వాసు, ఎన్. వెంకటేశ్వర్లు,కె. వేణు, ఎ. సుధాకర్,బి.సాయి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దారి దోపిడీ చేస్తున్న
# ముగ్గురు నిందితుల అరెస్ట్
**- రెండు పెప్పర్ స్ప్రే బాటిల్లు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం**



జగిత్యాల్ (ప్రశ్న న్యూస్) ఉపాధి కోసం వలస వచ్చి దారి దోపిడీలకు పాల్పడుతున్న నలుగురు ముఠా సభ్యులు గల దోపిడి దొంగలను పట్టుకున్నట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్ వెల్లడించారు ఈ మేరకు జగిత్యాలలో ఎస్పీ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను వెల్లడించారు. గత కొంతకాలంగా ఒంటరిగా ప్రయాణిస్తున్న మహిళలను లక్ష్యంగా చేసుకొని వారి కళ్ళల్లో పెప్పర్ స్ప్రే కొట్టి వారి మెడలో నుంచి బంగారు చైన్లు, ఒంటిపై గల విలువైన వస్తువులను గాని దొంగిలించే దారి దోపిడి ముఠాలోని ముగ్గురు దొంగలు నిన్న సాయంత్రం మెట్ పల్లి బస్టాండ్ ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా మెట్ పల్లి సి.ఐ, వారి సిబ్బంది వారిని పట్టుకుని అదుపులోకి తీసుకొని విచారించగా వీరు గత సంవత్సరం క్రితం ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుండి కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామానికి వచ్చి ఐస్ క్రీం లు విక్రయిస్తు జీవనోపాధి కొనసాగిస్తున్నారని తెలిపారు.అలా వచ్చిన డబ్బులతో జల్సాలకు అలవాటు పడి డబ్బులు సరిపోనందున దొంగతనాలు, దోపిడీ చేయాలని నిర్ణయించుకుని గత సంవత్సరం 30.10.2022 రోజున ముగ్గురు మహిళలు మెట్ పల్లి పాత బస్టాండ్ నుండి కోరుట్ల వైపుకు వెళు ండగా ముగ్గురు దారి దోపిడీ దారులు అదే ఆటోలో ఎక్కి మెట్పల్లి నుండి కోరుట్ల వైపుకు వెళ్తున్న దారి మధ్యలో మారుతి నగర్ వద్ద ఆటోను ఆపి ముగ్గురు మహిళలు, ఆటో డ్రైవర్ పై పెప్పర్ స్ప్రే చేసి ఒక మహిళ మెడలో నుండి మూడు తులాల బంగారు చైన్ దొంగిలించికుపోయారని వెల్లడించారు. అదేవిధంగా 21.08.2023 రోజున కూడా మేడిపల్లి గ్రామంలో ఇద్దరు భార్యాభర్తలు తమ ఆటోలో మేడిపల్లి అంగడిలో కూరగాయలు అమ్ముకొని తిరిగి కోరుట్లకు వెళుతున్న సమయంలో రాత్రి ఎనిమిది గంటల సమయంలో పై ముగ్గురు వ్యక్తులతో పాటు మరొక మైనర్ బాలుడు, వయస్సు14 సంవత్సరాలు మొత్తం నలుగురు కలిసి వారు ముందుగానే అనుకున్న పథకం ప్రకారం ఏ 1. ప్రకాష్ , ఎ2 దరోగా, మైనర్ బాలుడు మేడిపల్లిలో ఆటో ఎక్కి మేడిపల్లి శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ వద్ద ఆటో ఆపి డ్రైవర్ తో అందులోని ప్రకాష్ అను వ్యక్తి ఆటో వెనుక సీట్లో కూర్చుంటానని చెప్పి ఆటో ఆగగానే పెప్పర్ స్ప్రే తీసి డ్రైవర్ కళ్ళలోకి కొట్టి అతడి జేబులో నుండి డబ్బులు తీసేందుకు ప్రయత్నం చేయగా ఆటో డ్రైవర్, అతని భార్య అరుపులు కేకలు వేయగా ఎవరికైన దొరికిపోతామేమో అనే భయంతో అప్పటికే అక్కడ కాపు కాస్తున్న అభిషేక రాజపుత్ తో కలిసి మొత్తం నలుగురు అక్కడి నుండి పారిపోయారని వివరించారు.ఈ సంఘటనలో ఎలాంటి డబ్బులు గానీ వస్తువులు గాని పోలేదన్నారు. ఇదే క్రమంలో నిన్న సాయంత్రం కూడా మెట్పల్లి ప్రాంతంలో ఏదైనా దోపిడీ చేద్దామని ప్రకాష్ , దరొగ, అభిజిత్ రాజాపుత్ అను ముగ్గురు వ్యక్తులు రెండు పెప్పర్ స్ప్రే పట్టుకొని మెట్పల్లి బస్టాండ్ ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా మెట్పల్లి సి.ఐ వారి సిబ్బంది వారిని పట్టుకోవడం జరిగిందన్నారు. వారి నుండి రెండు పెప్పర్ స్ప్రే,మూడు సెల్ ఫోన్లు స్వాధీన పరుచుకొని ముగ్గురిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ముఠాలోని మైనర్ బాలుడు పరారీలో ఉన్నాడని పేర్కొన్నారు. అతడిని కూడా త్వరలోనే పట్టుకుంటామని చెప్పారు. దారి దోపిడీ ముఠా సభ్యుల్ని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన కోరుట్ల సి.ఐ ఎం. ప్రవీణ్ కుమార్, మెటపల్లి సి.ఐ కె. లక్ష్మీనారాయణ , కోరుట్ల ఎస్సై కిరణ్ కుమార్, మేడిపల్లి ఎస్సై చిరంజీవి, మేడిపల్లి పోలీస్ సిబ్బందిని అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు.

## సంఘం సభ్యురాలికి వీడ్కోలు పలికిన తోటి సభ్యులు



**వాజేడు (ప్రశ్న న్యూస్ )** వాజేడు మండలంలో వాజేడు గ్రామా సంఘంలోని వెన్నెల మహిళ పొదుపు సంఘం నుండి ఓక సభ్యురాలు అయిన సలాది రమాదేవి భర్త జనార్దన్ రావు సంఘం నుండి రిటైర్మెంట్ అయినందున రమాదేవి అనే సభ్యురాలిని సభ్యులు సన్మానించారు గత 20 సంవత్సరాలు నుండి సంఘంలో ఉండీ సంఘం ద్వారా పలు రకాల లోన్స్ తీసుకొని సకాలంలో చెల్లించి ముందుండి నడిపించారు ఇక నుండి సంఘం సభ్యులందరు కలిసి కట్టుగా ఉండీ సంఘం అభివృద్ధి పథంలో నడిపించాలని ఆర్థికంగా ఎదగాలని నా స్థానంలో ఒక కొత్త సభ్యురాలికి స్తానం కల్పించాలని మనసుస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపినారు ఈకార్యక్రమంలో రమాదేవి కి సంఘం సభ్యులు పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి నగతు 25000 రూపాయలు సభ్యులు అందజేశారు ఈకార్యక్రమంలో వెన్నెల పొదుపు సంఘం లీడర్స్ జాక శాంతం2 వ లీడర్ సి సి మల్లాచారి వివో ఏ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల క్షేత్రం లో నిత్య అన్నదాన
# వితరణ కు రూ, లక్ష విరాళం
**- దాతకు బాండు అందజేస్తున్న ఆలయ సహాయ కార్యీర్వహణాధికారి**



శ్రీశైలం(ప్రశ్న న్యూస్ ) శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న నిత్య అన్నదానికి, సత్య సాయి జిల్లా వాస్తవ్యులు మల్లికార్జున, 1,00,000/-విరాళాన్ని ఆలయ సహాయ కార్యీర్వహణాధికారి ఫణీంద్ర ప్రసాద్ కు అందజేశారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనం దేవస్థానం తరపున స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డూ ప్రసాదం అందజేశారు.

## సీనియర్ లీడర్లు వక్రీకరించి మాట్లాడుతున్నారు
**- ప్రశ్నించే దాంట్లో నిజలు కూడా ఉండాలే**



జగిత్యాల్ (ప్రశ్న న్యూస్) ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడిన మాటలు ఆయన స్థాయికి తగదు .అభ్యర్థి ప్రకటనతో పాటు బీ అర్ ఎస్ పార్టీ హైకమాండ్ అభ్యర్థులకు కోట్లు ఇచ్చారని ఆరోపణలు చేయడం బాధాకరం.తమకు హైదరాబాద్ లో అస్తులున్నయి .వందల ఎకరాల భూమి ఉండే. అన్ని తెలిసి జీవన్ రెడ్డి అసత్యాలు మాట్లాడటం సరి కాదు.పది సార్లు పోటి చేసింద్రు. ఎమ్మెల్యే గా ఓడిపోతే ఎమ్మెల్సీ గా పోటీ చేసింద్రు .ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కోట్లు పెట్టి ఆడ్స్ ఎలా ఇచ్చారు.అంత మొత్తంలో డబ్బు మీకు ఎలా వచ్చింది.ఇందిర గాంధీని తిట్టి రాజకీయాల్లోకి వచ్చారు జీవన్ రెడ్డి.ఇందిరా గాంధీ చనిపోయాక కాంగ్రెస్ పార్టీ లో చేరి నీతి సూక్తులు వల్లించడమా.ఎన్టీఆర్ బిక్ష పెడితే నాదెండ్ల భాస్కరరావు చెంతన చేరింది నిజం కాదా.డబ్బులు లేకుండానే ఓట్లు అడిగింద్ల డబ్బు ముట్టరు పైసలు ఇవ్వరా అంత సత్తే వంతులా మీరు మీ పార్టీ. మూడు గంటల ఉచిత కరెంట్ ఇచ్చి ముప్పు తిప్పలు పెట్టింద్రు.రుణ మాఫీ వచ్చింది మిత్తికి పోయిందని అబద్ధపు ప్రచారం. మీకు రుణ మాఫీ కాలేదా,పత్రిక ముఖంగా ప్రకటించాలి.కాంగ్రెస్ పాలిత రాష్ట్ర ల్లో రుణ మాఫీ రైతు బంధు, రైతు భీమా ఉందా, రోజు మీటింగ్ లు పెట్టి ఆరోపణలు చేయటం అయన స్థాయికి కరెక్ట్ కాదు.మొన్న కూడా నర్సింగాపూర్ లో మాస్టర్ ప్లాన్ ను రద్దు పరిచినా కూడా అబద్దాలు చెప్తూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారు అని బిఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆరోపించారు.

## వైసిపి జిల్లా ఉపాఅధ్యక్షులుగా తెన్నేటి జగ్జీవన్

**తాడేపల్లిగూడెం** వైసిపి జిల్లా ఉపాఅధ్యక్షులుగా తాడేపల్లిగూడెంకు చెందిన న్యాయవాది, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు తెన్నేటి జగ్జీవన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మీద అభిమానంతో పార్టీ అధికారంలోకి రావడానికి నియోజకవర్గంలో ఎంతో కృషి చేశానని తెలిపారు. పార్టీ నామీద నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్ష పదవి అప్పగించడంతో నాకు మరింత బాధ్యత పెరిగిందన్నారు.

జిల్లా వ్యాప్తంగా పార్టీ కమిటీ సభ్యులను మమేకం చేసుకుంటూ 2024 సంవత్సరంలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి పూర్తి సహకారం అందించిన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖమాత్యులు కొట్టు. సత్యనారాయణ, యువ నాయకులు కొట్టు విశాల్, పార్టీ జిల్లా అధ్యక్షులు అచంట శాసనసభ్యులు మాజీ మంత్రి చెఱుకువాడ రంగనాథరాజు, హోం మంత్రి వనిత, నియోజకవర్గ వైసిపి నాయకులకు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జగ్జీవన్ ను నియోజకవర్గంలోని పలువురు ఎంపిటిసిలు, ఎంపిపిలు, జెడ్పిటిసి, సర్పంచ్లు, తదితరులు అభినందించారు.

# సంపాదకీయం

## వ్యవసాయ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్

భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశానికి వ్యవసాయ రంగం వెన్నెముక లాంటిది. ఇంత ప్రాధాన్యత కలిగిన వ్యవసాయ రంగం సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త పుంతలు తొక్కుతోంది. వ్యవసాయ రంగంలో మొదట నాగలి పోయి ట్రాక్టర్ వచ్చినప్పుడు యంత్రాలు సాగుచేస్తాయా అన్నవాళ్లున్నారు. తర్వాత ట్రాక్టర్లకు హార్వెస్టర్లు, స్ప్రేయర్లు, ఇప్పుడు డ్రోన్లూ తోడవడంతో రైతులు ఈ పద్ధతులకూ అలవాటు పడ్డారు.ఆధునిక యంత్ర పరికరాల రాకతో వ్యవసాయ రంగం పుంజుకున్నది. కానీ తర్వాతి తరాలు మాత్రం వ్యవసాయం అంటే అమ్మో అంటున్న కాలం వచ్చేసింది. ఇలాంటి సమయంలో కృత్రిమ మేధ సాంకేతికత (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) తెరపైకి వచ్చింది. జనరేటివ్ ఏఐ ద్వారా వ్యవసాయంలో వ్యర్థాలను గణనీయంగా తగ్గించగల ప్రిసిషన్ వ్యవసాయం సాధ్యమవుతుంది. ఉదాహరణకు పంట పొలం మొత్తం తిరిగే డ్రోన్లు కలుపును గుర్తిస్తే అతితక్కువ కలుపు నాశనితో వాటిని తొలగించే ప్లాన్‌ను ఏఐ అందివ్వగలదు. అలాగే ఏయే మొక్కలకు నీరు అవసరం? వేటికి ఎండ కావాలన్న సూక్ష్మ వివరాలను కూడా ప్రిసిషన్ అగ్రికల్చర్ ద్వారా గుర్తించి అందించవచ్చు. ఉపగ్రహ ఛాయాచిత్రాలు, వాతావరణ సమాచారం, మట్టి కూర్పు వంటివన్నీ పరిగణిస్తూ చేసే ప్రిసిషన్ అగ్రికల్చర్ ద్వారా ఖర్చులు తగ్గుతాయి. దిగుబడులు పెరుగుతాయి.వ్యవసాయ రంగంపైనా ఇది ప్రభావం చూపుతున్నది. ఇప్పటికే వ్యవసాయరంగంలో కొన్ని కృత్రిమ మేధ సాంకేతికత ఆధారిత పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. దీనివల్ల రైతులకు ఏం మేలు జరగనుంది? వ్యవసాయ రంగానికి అంతిమంగా వచ్చేది లాభమా, నష్టమా? అన్న చర్చ సాగుతోంది.మనదేశ స్థూల జాతీయోత్పత్తిలో ఇప్పటికీ వ్యవసాయం వాటా దాదాపు 50 శాతం పైనే ఆధారపడి ఉన్నది. కోట్ల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్న రంగం ఇదే. అయితే రుతుపవనాలు, మార్కెట్ పరిస్థితులు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు లభించకపోవడం వంటి అనేక కారణాలతో వ్యవసాయం ఇప్పటికీ ఆశల జూదంగానే మిగిలిపోయింది.

ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని విస్తృత పరచి రైతులకు వ్యవసాయం లాభసాటిగా ఉండాలని తలచి వ్యవసాయ రంగానికి అనేక పథకాలు పెట్టి తద్వారా లాభాలు చేకూరుస్తున్నప్పటికీ నేటి పరిస్థితుల్లో వ్యవసాయం అంత లాభసాటిగా ఉండడం లేదు. దీనివల్లనే వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు డ్రోన్లు, మిషన్ లెర్నింగ్ వంటి ఆధునిక టెక్నాలజీల వాడకం మొదలైంది. అయితే గత ఏడాది విడుదలైన 'చాట్ జీపీటీ' ఈ ప్రస్థానాన్ని ఒక అడుగు ముందుకు తీసుకెళ్లిందని చెప్పాలి.మైక్రోసాఫ్ట్‌కు చెందిన అజూర్ ఓపెన్ ఏఐ సర్వీస్ ద్వారా చాట్ జీపీటీ ఆధారంగా తయారైన' జుగల్ బందీ' చాట్ బోట్ వీటిలో ఒకటి. రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వేర్వేరు సంక్షేమ, సహాయ పథకాల వివరాలను అందిస్తుందీ సాఫ్ట్ వేర్. వాట్సాప్ ద్వారా కూడా అందుకోగల ఈ చాట్ బోట్ ఇంగ్లీషులో ఉన్న ప్రభుత్వ సమాచారాన్ని పది భాషల్లోకి అనువదించి మరీ రైతులకు అందిస్తుండటం విశేషం. చాట్ జీపీటీ వంటి కృత్రిమ మేధ సాఫ్ట్‌వేర్‌లకు వ్యవసాయంతో ఏం పని? అని చాలామంది అనుకోవచ్చు. కానీ, దీని చేరికతో సాగు అన్ని రకాలుగా మెరుగవుతుందన్నది నిపుణుల అంచనా. సమాచారం ఎంత ఎక్కువగా ఉన్నా సెకన్లలో దానిని విశ్లేషించి రైతులకు ఉపయోగపడే కొత్త సమాచారాన్ని అందించగలగడం దీనితో సాధ్యం. నీరు, ఎరువులు, కీటకనాశనుల వంటి వనరులను అవసరమైనంత మాత్రమే వాడేలా చేయడం, పంట దిగుబడులు పెంచడం కోసం తోడ్పడగలదు. ఎప్పటికప్పుడు మారిపోయే వాతావరణాన్ని కూడా దృష్టిలో ఉంచుకుని తగిన సలహా, సూచనలు ఇవ్వగలదు.వందేళ్ల వాతావరణ సమాచారం, మట్టి కూర్పు, పంటకు ఆశించే చీడపీడలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని వేసిన పంట ఎంత బాగా పండుతుంది అని కచ్చితంగా చెప్పగలదు. దీన్నే అంచనా విశ్లేషణ (ప్రిడిక్టివ్ అనాలసిస్) అంటారు.

ఒకవేళ నష్టం జరిగే అవకాశముంటే దాన్ని వీలైనంత తగ్గించుకునే సూచనలూ అందుతాయి.పరిస్థితులు, అవసరాలకు తగ్గట్టుగా సూచించగలదు. వేర్వేరు మార్గాల ద్వారా సమాచారాన్ని సేకరించి విశ్లేషించడం, సొంతంగా పంటల తాలూకు సిమ్యులేషన్లు తయారు చేసుకుని అత్యున్నత సాగు పద్ధతులు, పంటలను అంచనా వేయడం సాధ్యమవుతుంది. దీనిద్వారా పంట దిగుబడులు, వ్యవసాయ రంగ ఉత్పాదకత గణనీయంగా పెరిగే అవకాశం ఏర్పడుతుంది.నిప్పు ... విద్యుత్తు... ఎలాగైతే మానవజాతి అభివృద్ధిని కీలక మలుపులు తిప్పాయో అలాగే కృత్రిమమేధ కూడా అంతటి ప్రాముఖ్యత కలిగినదని అంటారు గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్. మనిషీ, యంత్రమూ చేయీ చేయీ కలిపి ఆడుతూ పాడుతూ పని చేసే రోజులు వచ్చేశాయంటారాయన. కృత్రిమమేధ సాయంతో యంత్రాలు ఇప్పుడు చదవగలవు, రాయగలవు, మాట్లాడగలవు... మనిషి చేసే ఎన్నో పనుల్ని అవి చేయగలుగుతున్నాయి కాబట్టి వాటికి ఆ పనులు అప్పజెప్పి మనుషులు అంతకన్నా పై స్థాయిలో... సృజనాత్మకత, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ అవసరమైన పనులు చేసుకోవాలన్నది నిపుణుల సూచన.

అంటే, ఇక ముందు ఏఐ అన్ని రంగాల్లోనూ మనకి కుడిభుజంగా మారనుందన్న మాట! ఏదేమైనా, ఈ కృత్రిమ మేధ సాంకేతికత (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) పద్దతి ద్వారా అయినా మన దేశానికి వెన్నెముక అయిన రైతన్నకు వ్యవసాయం లాభసాటిగా జరగాలని, వ్యవసాయంలో నష్టం వచ్చిందనే కారణంతో రైతులు వేలాదిగా ఆత్మహత్యలకు పాల్పడకూడదని ఆశిద్దాం. రైతు కుటుంబాలు మరింతగా అభివృద్ధి చెందాలని కోరుకుందాం

# రోజూ చేసే పనులే వెన్నునొప్పికి కారణాలు..





### - ఈ లక్షణాలు ఉంటే జాగ్రత్త!

మానవ శరీరంలో అత్యంత ముఖ్యమైన, సున్నితమైన భాగంగా వెన్నెముకును చెప్పొచ్చు. వెన్నెముకకు చిన్నపాటి గాయమైనా ప్రాణం విలవిల్లాడుతుంది. అలాగే రోజువారీ పనులపైనా ఈ ప్రభావం కనిపిస్తుంది. అయితే, వెన్నెముక సమస్యలను వెంటనే గుర్తించడం కష్టమే. ప్రాబ్లమ్ వచ్చిన తర్వాత తగ్గించడం అంత సులువు కాదు. అందుకే, మొదటి నుంచి జాగ్రత్తగా వ్యవహరిస్తే వెన్నెముక సమస్యలు రాకుండా కాపాడుకునే అవకాశం ఉంది. మనం ప్రతి రోజూ చేసే పనులే మన వెన్నెముకపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందనే విషయం చాలా మందికి తెలియదు. ఆ పనులే మెల్లిమెల్లిగా వెన్నును కుంగదీస్తాయి. బరువులు ఎత్తుడంతోపాటు వ్యాయామాలు చేయడమూ వెన్నుముకపై భారాన్ని పెంచుతాయి. ఈ నేపథ్యంలో రోజువారీ పనుల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండటం తప్పనిసరి.

**ఎక్కువగా ఫోన్ వాడుతున్నారా?** : మొబైల్ ఫోన్ వినియోగం వెన్నెముకపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఎక్కువ సేపు తలను ఒకవైపే ఆన్చడం, మెడను పక్కకు వాల్చి ఫోన్ మాట్లాడటం, అతిగా గేమ్స్ ఆడటం వంటివి వెన్నుకు భారంగా మారతాయి. అందుకే ఫోన్ వాడకాన్ని తగ్గించండి. ముఖ్యంగా పిల్లలను ఫోన్‌కు దూరంగా ఉంచండి. మొబైల్‌తో ఎక్కువ సేపు గడిపితే భవిష్యత్తులో మెడ, వెన్నెముక సమస్యలు తలెత్తే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని గుర్తుంచుకోవాలి.

**హై హీల్స్ వేసుకుంటున్నారా?:** మహిళలు ఎక్కువగా హైహీల్స్ ధరించి నడవడానికి ఇష్టపడతారు. కానీ హైహీల్స్ వేసుకోవడం మంచిది కాదు. చాలా ప్రమాదకరం కూడా.. ఎక్కువ సేపు హైహీల్స్‌పై నడిచేవారికి వెన్ను అమరిక అదుపు తప్పుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీని వల్ల భవిష్యత్తులో వెన్ను సమస్యలు తలెత్తుతాయి. హైహీల్స్‌కు బదులు ఫ్లాట్ చెప్పులు ధరించడమే మంచిది. మామూలు ఎత్తు ఉండే చెప్పులు వేసుకున్నా పెద్దగా ఇబ్బందులు ఉండవు.

**అధిక బరువులు ఎత్తొచ్చా?:** రోజూవారీ కార్యక్రమాల్లో భాగంగా ఒక్కోసారి అధిక బరువులు ఎత్తాల్సి ఉంటుంది. ముఖ్యంగా సంచులు, సూట్‌కేసులు మోస్తున్నప్పుడు ఒక చేత్తో పక్కకి వాలిపోవడం సహజమే. దీని వల్ల వెన్నెముక సమస్యకు దారితీయొచ్చు. వ్యాయమాలు చేసేప్పుడు కూడా ఇష్టానుసారంగా బరువులు ఎత్తొద్దు. ట్రైనర్ సూచనల మేరకే బరువులు ఎత్తాలి. పిల్లల స్కూల్ బ్యాగ్గులు సైతం ఎక్కువ బరువు ఉండకుండా చూసుకోవాలి. పిల్లల శరీర బరువులో 20 శాతం కంటే ఎక్కువ బరువు మోయకూడదు.

**ఎలా నిద్రపోతున్నారు?:** నిద్రలో పడుకొనే భంగిక సక్రమంగా ఉంటే వెన్నెముకకు సౌకర్యంగా ఉంటుంది. లేకపోతే వెన్నెముక అదుపుతప్పుతుంది. పడుకొనే భంగిమ సక్రమంగా లేకపోతే వెన్నెముకపై అదనపు ఒత్తిడి పెరిగి మెడ నొప్పి వస్తుంది. తలగడ ఎత్తు కూడా దీనిపై ఆధారపడి ఉంటుంది. ఎత్తైన తలగడ కాకుండా తక్కువ ఎత్తుతో ఉండే దిండులను వాడటం మంచిది. వీలైతే మోకాళ్ల కింద ఒక తలగడ పెట్టుకుంటే శరీరానికి హాయిగా ఉంటుంది. ఇంటి పనులు చేసేటప్పుడూ చాలా జాగ్రత్తగా ఉండాలి. వెన్నుపై భారం పడకుండా పనులు చేయడాన్ని అలవర్చుకోవాలి.

**ఎక్కువగా కూర్చుంటున్నారా?**: కార్యాలయాల్లో ఎక్కువ సేపు కుర్చీలకు అతుక్కుని ఉండేవారికి కూడా వెన్నెముక సమస్య తప్పదు. తప్పుడు భంగిమలో కూర్చుంటే వెన్నుముక అదుపు తప్పుతుంది. తుంటిపై ఎక్కువ భారం పడుతుంది. ఈ సమస్య రాకూడదంటే.. ప్రతి అరగంటకు ఒకసారి తల, మెడను కిందికి, పైకి, కుడి-ఎడమలకు తిప్పుతూ ఉండాలి. ఎక్కువసేపు కూర్చునేవారికి వారికి.. మెడ, వెనుక కండరాలు, వెన్నెముకపై ఒత్తిడి పెరుగుతుంది. వెన్నుభాగం కుర్చీకి నిటారుగా ఉండాలి. పాదాలు నేలను తాకాలి. ప్రతి అరగంటకు ఒకసారి లేచి అటూ ఇటూ తిరుగుతూ ఉంటే చాలా మంచిది.

**పోషకాహారం తీసుకోండి:**
ఆహారపు అలవాట్లు బాగుంటే ఆరోగ్యం కూడా బాగుంటుంది. అందుకే చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. కాల్షియం, ప్రొటీన్లు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకుంటే చాలా మంచిది. తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు, అవకాడో వంటివి వెన్నుకు చాలా మేలు చేస్తాయి. ఈ లక్షణాలతో బాధపడుతున్నారా?: నడిచేప్పుడు ఇబ్బందిగా ఉండటం, మూత్ర విసర్జన సమస్యలు, కాళ్లు, భుజాలు కదిపేందుకు ఇబ్బంది పడటం, తిమ్మిర్లు రావడం, స్పృహ కోల్పోవడం, తలనొప్పితోపాటు తీవ్రమైన మెడ నొప్పి లాంటితో బాధపడుతున్నారా? అయితే వెంటనే సంబంధింత డాక్టర్లను కలవాలి.

# వేడి నీటి స్నానంతో ఇన్ని ప్రయోజనాలా?



వేడి నీటితో స్నానం చేయడం ఆరోగ్యానికి మంచిదా.. కాదా అని ఆలోచిస్తున్నారా? స్టడీలో తేలిన ఈ విషయాలు తెలిస్తే తప్పకుండా ఆశ్చర్యపోతారు. చాలామందిలో ఓ గందరగోళం ఉంటుంది. వేడి నీళ్ల స్నానం మంచిదా? చన్నీళ్ల? అనే సందేహం ఉంది. అయిదే, దీనిపై పరిశోధకులు కొన్ని ఆసక్తికర విషయాలు తెలిపారు. వేడినీటితో స్నానం చేయడం వల్ల శరీరానికి కొంతమేర వ్యాయామం చేసిన ఫలితం కలుగుతుందని పేర్కొన్నారు. వ్యాయామం చేయడం వల్ల శరీరంలో వేడి పుడుతుంది. వేడినీటి స్నానం చేయడం వల్ల కూడా శరీరంలో అలాంటి ప్రక్రియ జరుగుతుందని వెల్లడించారు. అధ్యయంలో భాగంగా పరిశోధకులు 2,300 మంది మధ్య వయసు వ్యక్తులను 20 ఏళు గమనించారు. వారిలో వారానికి ఒకసారి ఆవిరి లేదా వేడి స్నానం చేసినవారిలో 20 ఏళ్ల కాలంలో సగం మంది మృతి చెందినట్లు తెలుసుకున్నారు. వారంలో రెండు నుంచి మూడుసార్లు ఆవిరి స్నానం చేసినవారిలో 38 శాతం మంది చనిపోయారు. నిత్యం వేడి స్నానం చేసే వారిలో గుండెపోటు, ఇతరాత్ర గుండె సమస్యల ముప్పు తగ్గుతున్నట్లు తెలుసుకున్నారు. వేడి నీటి స్నానం వల్ల రక్త సరఫరా పెరగడం, రక్తపోటు తగ్గడం వంటివి జరుగుతున్నాయని, అందువల్లే గుండె సమస్యలు తగ్గాయని తెలిపారు. వేడి నీటి స్నానం గురించి ఫాల్కనర్ మరో పరిశోధన నిర్వహించారు. ఇందులో పాల్గొన్న అభ్యర్థుల్లో రక్తంలో చక్కెర స్థాయిలు, శరీరంలోని అంతర్భాగాల్లో ఉష్ణోగ్రతలను కొలిచేందుకు ఏర్పాట్లు చేశారు. అధ్యయనం మొదటి దశలో అభ్యర్థులు 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉన్న వేడి నీటిలో కొలనులో గంట సేపు స్నానం చేశారు. రెండో దశలో వీరందరితో గంటపాటు సైకిల్ తొక్కించారు. ఈ రెండు దశల్లో వారి శరీరాల్లో కలిగిన మార్పులను గమనించారు. వేడినీటి స్నానం చేసినవారిలో 140 క్యాలరీలు కరిగినట్లు గుర్తించారు. గంట సేపు సైకిల్ తొక్కినవారిలో సుమారు 630 క్యాలరీలు కరిగినట్లు తెలుసుకున్నారు. సైకిలింగ్‌తో పోల్చితే వేడి నీటి స్నానం వల్ల కరిగిన క్యాలరీలు తక్కువే కావచ్చు. కానీ, కేవలం స్నానంతోనే 100 పైగా క్యాలరీ తగ్గడం నిజంగా ఆశ్చర్యకరమే కదూ.

# యాదాద్రి క్షేత్రం.. సొబగుల సోయగం

అద్భుత శిల్పకళా నైపుణ్యంతో యాదాద్రిలో పంచనారసింహ క్షేత్రం రూపుదిద్దుకుంటోంది. ఆధారశిల నుంచి రాజగోపురం వరకు నల్లరాతి కృష్ణ శిలలతో నిర్మాణం అవుతున్న ఏకైక ఆలయంగా చరిత్రలో నిలిచిపోనుంది. ఇప్పటికే ప్రధాన ఆలయ పనులన్నీ పూర్తి చేసుకున్న స్వయం భూక్షేత్రం.. త్వరలోనే భక్తులకు పునః దర్శనం కల్పించే దిశగా తుది మెరుగులు దిద్దుకుంటోంది. ఈ ఆలయం భక్తులకు పురాణ ప్రాశస్త్య శోభను కలిగించనుంది. కృష్ణశిలలతో ఇప్పటికే ఆలయాన్ని అంతా నిర్మించారు. ఆలయానికి నలు వైపులా భక్తులను ఆకర్షించే విధంగా రాతి విగ్రహాలను ఏర్పాటు చేశారు.

**నలు దిక్కులా రాతి విగ్రహాలు :** లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునఃనిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. ప్రధానాలయాన్ని పురాణ ప్రాశస్త్యమైన రాతి శిలా సౌరభాలను అద్దుతున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు అడుగడుగునా ఆధ్యాత్మిక చింతన కలిగే విధంగా తీర్చిదిద్దుతున్నారు. ఇందులో భాగంగానే ప్రధానాలయ మండపానికి నలుదిక్కులా విమానాలు, ప్రాకార మండపాలపై దేవదేవుడు నృసింహుడి ఇష్టవాహనమైన గరుత్మంతుడి విగ్రహాలను, ఆ విగ్రహాలకు ఇరువైపులా సింహం, శంకుచక్ర నామాలు ఏర్పాటు చేశారు. రెండున్నర అడుగుల ఎత్తుతో గరుత్మంతుడి విగ్రహాలు, ఒకటిన్నర అడుగు ఎత్తుతో సింహపు విగ్రహాలు, శంకు, చక్ర, తిరునామాలను అమర్చారు.

**లోపలి సాలహారాల్లో విగ్రహాల బిగింపు** ప్రధాన ఆలయ మొదటి ప్రాకారంలోని సాలహారాల్లో శ్రీత్రిదండి చినజీయర్ స్వామి సలహాలు, సూచనలతో దేవతా మూర్తుల విగ్రహాలను బిగించే ప్రక్రియను ఇటీవల పూర్తి చేశారు. ప్రధాన ఆలయం మొదటి ప్రాకారంలో సాలహారాల్లో 93 విగ్రహాలను బిగించారు. ఇందులో ప్రధానంగా దశవతారాలు, అష్టలక్ష్మి, నృసింహస్వామి, ఆళ్వారులు, నారాయణమూర్తి వంటి విగ్రహాలను అమర్చారు. ఈ అంతర్, బాహ్య ప్రాకార మండపాల పైభాగంలోని సాలహారాల్లో విగ్రహాలను బిగించాల్సి ఉంది. సుమారు 150 విగ్రహాలు ప్రస్తుతం ఆళ్లగడ్డలో తయారు అవుతున్నాయి. వీటిని ఆలయ ప్రారంభం వరకు బిగించనున్నారు.

**రాజగోపురాల ముందు..** ఆలయానికి నలు దిశలుగా పంచ, సప్త తల రాజగోపురాలను నిర్మించారు. ఈ రాజగోపురాలకు ముందు భాగంలో ప్రత్యేక ఆకర్షణీయంగా రాతి విగ్రహాలను ఏర్పాటు చేశారు. తూర్పు, పడమర రాజగోపురాల ముందు భారీ ఏనుగులు, ఉత్తర, దక్షిణ రాజగోపురాల ముందు భాగాల్లో రాతితో చెక్కిన భారీ సింహం విగ్రహాలను అమర్చారు. తూర్పు రాజగోపురం నుంచి భక్తులు ఆలయంలోకి ప్రవేశించి పడమటి రాజగోపురం నుంచి బయటికి వచ్చే సమయంలో ఈ భారీ ఏనుగు విగ్రహాలు కనువిందు చేయనున్నాయి.

ఇక ఆలయానికి దక్షిణ, ఉత్తర రాజగోపురాల దిక్కుల్లో పర్యటించే సమయంలో సింహం విగ్రహాలు భక్తులను ఆధ్యాత్మిక పారావశ్యంలోకి ముంచెత్తనున్నాయి.

# అడపాదడపా ఉపవాసాలతో ఆరోగ్య సమస్యలు.. అధ్యయనం

మన వాళ్లలో ముఖ్యంగా ఆడవాళ్లు ఉపవాసాలు చేస్తుండటం చూస్తుంటాం. కొందరు ప్రత్యేక రోజుల్లో ఉపవాసాలు ఉంటే.. మరికొందరు అడపాదడపా ఉపవాసాలు చేస్తున్నారు. లంఖనం పరమౌషధం అనేది మనం వినే ఉంటాం. అయితే, ప్రత్యేక సందర్భాల్లో ఉపవాసం ఉంటే ఆరోగ్యానికి ఏం ఢోకా ఉండదు కానీ, అప్పుడప్పుడు ఉపవాసాలు చేస్తూ డొక్కలు మాడ్చుకుంటే మాత్రం ఆరోగ్య సమస్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు వైద్య నిపుణులు. రెగ్యులర్‌గా ఉపవాసం చేయడమే ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్. దీన్నే 5:2 డైట్ అని కూడా అంటుంటారు. అంటే వారంలో 5 రోజులు నార్మల్‌గా ఆహారాలు తీసుకుని మిగతా 2 రోజులు తిండిపై పరిమితులు పెట్టుకుంటారు. ఈ డైట్ కారణంగా చాలా మంది శరీరం బరువు తగ్గుతుంటారు. కొవ్వు శాతం తగ్గి గుండె సమస్యలు రాకుండా ఉంటాయి. కొన్ని రకాల క్యాన్సర్లు రాకుండా ఉంటాయి. అయితే, బ్లడ్ షుగర్ స్థాయిల్లో తేడాలున్నవారు, గర్భవతులు, బాలింతలు, టీనేజీ అమ్మాయిలు, ప్రెగ్నెన్సీ కోసం ట్రై చేస్తున్నవారు, ఫెర్టిలిటీ ప్రాబ్లమ్స్ ఉన్నవారు ఈ అడపాదడపా ఉపవాసాల జోలికెళ్లకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.అడపాదడపా ఉపవాసం చేస్తున్నవారు ఎలాంటి ఆహారాన్ని తీసుకోరు. నీరు, బ్లాక్ కాఫీ, టీ వంటి తక్కువ క్యాలరీలు ఉన్న ఆహారాలు, పానీయాలే తీసుకుంటారు. తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు, లీన్ ప్రోటీన్ వంటి ఆరోగ్యకరమైన ఆహారాలు తీసుకోవాలి. అయితే, ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్‌పై జరిపిన అధ్యయనం ఫలితాలు ఈటింగ్ బిహేవియర్స్ పత్రికలో ప్రచురించారు. యుక్త వయస్కుల్లో ఈ రకం ఉపవాసాల వల్ల ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండకపోవచ్చునని, ఇది క్రమరహితమైన ఆహారపుటలవాట్లకు దారితీయవచ్చునని నివేదిక స్పష్టం చేస్తున్నది. అడపాదడపా ఉపవాసం-ప్రవర్తనలు-తినే రుగ్మతల సైకోపాథాలజీ మధ్య సంబంధం న్నదని ఈ అధ్యయనం చేపట్టిన పరిశోధకులు కనుగొన్నారు. అడపాదడపా ఉపవాసాల కారణంగా ఇన్సులిన్ సెన్సిటివిటీ, గుండె ఆరోగ్యం మెరుగవడం నుంచి అల్జీమర్స్ వ్యాధి, క్యాన్సర్ వంటి రుగ్మతలను నివారించడం వరకు.. అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నట్లు ఇదివరకే తేలింది. అయితే, ప్రస్తుత పరిశోధకులు మాత్రం భిన్నంగా సూచిస్తుండటం విశేషం. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా రిక్రూట్ చేసుకున్న మహిళలు, పురుషులు, థర్డ్ జెండర్ వ్యక్తుల నుంచి డాటాను సేకరించారు. 2,762 మంది కౌమార, యువకుల డాటాను పరిశోధకులు విశ్లేషించారు. ఈ రకం ఉపవాసం ఇటీవలికాలంలో ప్రాచుర్యం పొందిందని, పెద్ద సంఖ్యలో ప్రజలు ఆచరిస్తున్నారని కనుగొన్నట్లు అధ్యయన రచయిత కైల్ టీ గాన్సన్ తెలిపారు. అయితే, ఈ రకం ఉపవాసాలపై మరింత లోతైన పరిశోధన చేయాల్సిన అవసరం ఉన్నదని ఆయన పేర్కొన్నారు.



# దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**- పాల్గొన్న ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్**



**జగిత్యాల్ (ప్రశ్న న్యూస్)** భవిత సెంటర్స్ ద్వారా వివిధ వైకల్యం కలిగిన దివ్యాంగులకు, ఫిజియోథెరపీ ,మాటలు రాని వారికి స్పీచ్ తెరఫీ ,ఇప్పించడం, దివ్యాంగులకు సమాజంలో ఒక వ్యక్తిగా ప్రత్యేక స్థానం కల్పించడం జరుగుతుందని, జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. దివ్యాంగుల సంపూర్ణ అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని కలెక్టర్ తెలిపారు. జగిత్యాలలో భారత కృతిమ అవయవాల నిర్మాణ సంస్థ సమగ్ర శిక్ష తెలంగాణ ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో ఉచిత ఉప పరికరాల పంపిణీ కార్యక్రమంలో ,ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్, కలెక్టర్ యాస్మిన్ భాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ లో ఒక సెపరేట్ విభాగం నడుస్తుందని దీంట్లో భాగంగానే ప్రత్యక్షంగా శిక్షణ అయిన టీచర్స్ ను, నియమించుకొని ఐఆర్టిసి భవిత సెంటర్స్ లో దివ్యాంగులు చాలామంది నమోదు చేసుకొని మానసిక శారీరక దివ్యాంగులకు ఫిజియోథెరపీ మాటలు రాని వారికి స్పీచ్ తెరఫీ, ఇప్పిస్తున్నామన్నారు. దివ్యాంగులను గుర్తించి వీల్ చైర్స్, ట్రై సైకిల్స్ వివిధ ఇతర పరికరాలు అందించామన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ దివ్యాంగుల అవసరాలను గుర్తించి అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఒక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లతా, మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ గోల్ శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, వ్యాధి బాధిత లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన ట్రాఫిక్ ఎస్ఐ కె నరేష్




కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) ట్రాఫిక్ నియమాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ కె నరేష్ సూచించారు. శుక్రవారం రుద్రంపూర్ పాలిటెక్నిక్ కళాశాలలో ట్రాఫిక్ ఎస్సై కె నరేష్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు లో ట్రాఫిక్ ఎస్ఐ కె నరేష్ మాట్లాడుతు చదివే వయస్సులోనే ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఎంతో అవసరమన్నారు. లైసెన్స్ లేకుండా, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ లో డ్రైవింగ్ లు చేయడం వల్ల వారికే కాకుండా ఇతరులకు కుడా ప్రమాదకరంగా మారుతున్నారని అన్నారు. మీ వయసు ఉన్న విద్యార్థుల్లో ఎక్కువ శాతం ర్యాష్ డ్రైవింగ్ బారిన పడుతున్నారన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారిపై తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మైనర్లు వాహనం నడిపితే చలాన్ విధిస్తామన్నారు. అలాగే తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకూడదు అని తెలియజేసారు. యువత సిగ్నల్స్ తప్పించుకోవడానికి గల్లీ రోడ్లలో తిరుగుతున్నారు. గల్లీ రోడ్ల నుండి వెళ్లి ప్రమాదాల గురికావద్దని, ప్రతి వాహన దారులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవు ఆన్నారు. వాహనం నడిపేటప్పుడు సెల్ ఫోన్ తో మాట్లాడిన సిగ్నల్ దగ్గర జంపింగ్ చేసిన త్రిబుల్ రైడింగ్ చేసిన ఆటోమేటిక్ గా సీసీ కెమెరాలు నమోదు అవుతుందని తద్వారా జరిమానా విధిస్తామన్నారు. ఈ విషయాన్ని ప్రతి వాహనదారులు గమనించి ట్రాఫిక్ నియమాలు పాటించాలని అన్నారు. ఏలాంటి వాహన పత్రాలు లేని వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలిస్తామని హెచ్చరించారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపకూడదన్నారు. ఓవర్ స్పీడ్ తగ్గించాలనీ, ఏదైనా ప్రమాదం జరిగితే జీవితాలు కోల్పోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. మద్యం సేవించడం, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం అత్యంత ప్రమాదమని అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వాహనానికి ఇన్సూరెన్స్, ఆర్సి రికార్డులు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ ఉంటే ప్రమాదాలు జరిగినపుడు ప్రయోజనం పొందవచ్చున్నారు. విద్యార్థులు యువత హెల్మెట్ తప్పక ధరించాలనీ, ఏదైనా ప్రమాదం జరిగితే జీవితాలు కోల్పోవాల్సి వస్తుందన్నారు. ఈ అవగాహనా కార్యక్రమంలో ఎస్సై 2 మదార్, ఏఎస్సై రఫీ, కానిస్టేబుల్ అహ్మద్, హనుమంత్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ రేగా కాంతారావు

**- పొదెం వీరయ్య జోలికి వస్తే ఊరుకోం**



భద్రాద్రి బ్యూరో (ప్రశ్న న్యూస్) డిసిసి అధ్యక్షులు భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ను అవమానించే విధంగా ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోమని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో గెలిచి స్వలాభం కోసం టిఆర్ఎస్ పార్టీలో చేరిన రేగా కాంతారావు కు పార్టీ కోసం అహర్నిశలు పాటుపడే వీరయ్య విమర్శించే అర్హత లేదన్నారు. రేగా కు దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్ళీ పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. ఇలాంటి ఘటన మళ్ళీ పునరావృతం అయితే నియోజకవర్గంలో రేగా కాంతారావును తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, బిబ్లాక్ అధ్యక్షులు బెల్లంకొండ వాసుదేవరావు, జిల్లా కార్యదర్శి చల్లా వెంకటనారాయణ, పినపాక నియోజకవర్గం సీనియర్ నాయకులు కణితి కృష్ణ,సారపాక టౌన్ అధ్యక్షులు ఎల్లంకి రామకృష్ణ, గుంటక శేషిరెడ్డి దేవిరెడ్డి వెంకటరామరెడ్డి, ఉండేటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## బోయిన్పల్లి మార్కెట్లో

# రేపు ఏకగ్రీవమా.? ఎన్నికలా.?




కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) బోయిన్పల్లి మార్కెట్లో ఏఎంసీ ఎన్నికల్లో చిత్రమైన సిత్రాలను పరిచయం చేస్తున్నాయి. ముందే చెప్పింది "ప్రజా ప్రశ్న న్యూస్ టైం"మూడు రెండౌవు తాయి, రేపు రెండు ఒకటౌవు తుంది.ఈ నెల 18న జనరల్ బాడీ సమావేశం, ఆపై గురి ఏఎంసీ అధ్యక్షుని పదవిపై, ఎనిమిది రోజుల్లో కథ సుఖాం తం చేసిన మేధావి తలసాని శంకర్ యాదవ్.నిన్న బోయిన్ప ల్లి మార్కెట్లో నామినేషన్ దాఖ లు చేయడానికి తన మిత్రబృం దం తో కలిసి షాపు నెంబర్ టీవీ 46 నుంచి ఊరేగింపుతో బయలు ేరారు.రథం పై నుం చి అందరికీ అభివాదం చేస్తూ , డప్పు, వాయిద్యాలు మధ్య మార్కెట్ యార్డు మొత్తం తన వైపు చూసేలా ఊరేగింపు ముం దుకు సాగింది.అలాగే డాక్టర్ బి.ఆర్ . అంబేద్కర్ కూరగా యల మార్కెట్ అసోసియేష న్ తాజా మాజీ



జనరల్ సెక్రటరీ తలసాని శంకర్ యాదవ్ ని ఆయన అభిమానులు ఁజమాలతో సన్మానం చేసి కేరింతలతో ఉత్సాహంగా జై శంకర్ యాదవ్ అంటూనినాదా లుేశారు.అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి సోమదేవంధర్ రెడ్డి కి తన నామినేషన్ పత్రాలను ఒదజేశారు.సోమ మాట్లాడుతూ 25,26 రెండు రోజులు నామినేషన్లు దాఖలుచేస్తారు, తరువాత 27 విత్డ్రాలు ఉన్న కారణంగా మిగితా విషయాలు తర్వాత వెల్లడిస్తా మన్నారు.ప్రస్తుతం ఏఎంసీ ఎన్నికల్లో,అది అధ్యక్షుడ్ని బరిలో ఉన్నది ఇద్దరు మాత్రమేవారి వివరాలు 1)తలసాని శంకర్ యాదవ్ 2) బద్రప్ప.నామినేషన్ దాఖలు చేసిన తర్వాతతలసాని శంకర్యాదవ్ మాట్లా డుతూ ఇరవై రెండు ఏళ్లు క్రితంమోండా మార్కెట్ నుంచి విడిపోయిన తర్వాత బోయిన్ పల్లి మార్కెట్ యార్డు గా ఆవిర్భావించి అంచెలంచెలుగామార్కెట్ అభివృద్ధి చెందుతూతెలంగాణ కీర్తి ప్రతిష్టలు పెం పొందించే విధంగా వ్యాపారాలు కొనసాగుతున్నాయి . అలాగే రాష్ట్రం సాధించిన తర్వాత వ్యవసాయంలో నూతన ఒరవ డి సృష్టిస్తున్నాం.వ్యవసాయ రంగంలో కొత్త సంస్కరణలతో ముందుకు దూసుకుపోతూ , పంట దిగుబడి లో దేశంలో నెంబర్ వన్ గా మారడం అంతా సిఎం కేసిఆర్ చలువే అని పొగుడుతూ జై తెలంగాణ జై సిఎం కేసిఆర్ అంటూ నినాదం చేశారు శంకర్ యాదవ్.మార్కట్లో ఏ నోట విన్నా ఇదే మాట తలసాని కుటుంబానికిఎదురు లేదు.అదిగాక మార్కె ట్లో ఎన్నికలు జరగవు, యూనాన్మాస్ తో అన్న శంకరన్న గెలుపు ఖాయం ఆదివారంతో కథసుఖాంతం.సోమవారం కార్యా చంణ ప్రకటిస్తారు నూతనఅసో సియేషన్ సేవలు అందుబాటు లోకి వస్తాయని మార్కెట్ వర్గా లు అభిప్రాయం వ్యక్తం చేస్తు న్నారు.ఈ కార్యక్రమంలో తల సాని నర్సింగ్ యాదవ్,తలసాని శివ యాదవ్,సి.చంద్రరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,మిర్యాల శీను, బాలమల్లు, పికే.కృష్ణ,డిసి.ప్రభాకర్,అంజి,ఎన్.ఎం.సి.శ్రీను, దేవేందర్, బిక్షపతి, రాజు, హనుమంతరావు, కనకయ్య, వేణు గోపాల్ రెడ్డి, బాల్ రెడ్డి, ఏనుగుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుని పుట్టినరోజు క్యాంపు కార్యాలయంలో వేడుకలు



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఉద్యమంలో నేను సైతం అంటూ, టిఆర్ఎస్ ఇచ్చిన ప్రతి పిలుపులో ముందు వరుసలో ఉంటూ జై తెలంగాణ జై జై తెలంగాణ నినాదాలతో హోరెత్తించారు సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంత ఉద్యమకారులు పెంట శ్రీహరి.తెలంగాణ పోరాటంలో తన ప్రాణాలను కూడా లెక్కచే యకుండా అహర్నిశలు జాతి కోసం రోడెక్కి, ధర్నాలు రాస్తా రోకోలు ర్యాలీల్లో పాల్గొన డమే కాకుండా మరో పదిమంది ని ఉద్యమం వైపు నడిపించిన ఘనుడు పెంట శ్రీ హరి.ఆయన పుట్టిన రోజు సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేఅభ్యర్థి లాస్యనందిత ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహిం చారు.లాస్యనందిత మాట్లాడు తూ ఉద్యమ కెరటం పెంట శ్రీ హరి కి నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు.అలాగే దివంగత నేత మాజీ ఎమ్మెల్యే సాయన్న ప్రియా శిష్యుడిని గుర్తు చేశారు. అదిగాక మా కుటుంబ సభ్యులే గాక బిఆరెఎస్ సినియర్నాయ కులు అంటూ పొగడ్తలతో ముంచెత్తారు లాస్యనందిత. ఈ కార్యక్రమంలో బిఆరెఎస్ సినియర్ మహిళా నాయకు రాలు నివేదిత, ఐదో వార్డు అధ్యక్షుడు కిరణ్కుమార్,రేపల్లి వెంకటేష్ రమేష్,బాలాచారి, సంధి శ్రీనివాస్, మల్లేష్, సంతోష్, జాన్సీ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో చేరిన మైనార్టీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు

**మంథని (ప్రశ్న న్యూస్)** మంథని పట్టణ మైనార్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం డి. ఎజాజ్



అహ్మద్ పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్,మంథని మున్సిపల్ ఛైర్పర్సన్ పుట్ట శైలజ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి మంథని నియోజకవర్గ భీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# బీసీల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు బీపీ మండల్

**- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏగోళపు శంకర్గౌడ్**

**- మంథని ఎంపీపీ కొండ శంకర్**



**మంథని (ప్రశ్న న్యూస్ )** బీసీ సామాజికవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు బీపీ మండల్ అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్గౌడ్ అన్నారు. బీసీ రిజర్వేషన్ పితామహుడు బీపీ మండల్ జయంతి వేడుకలను పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ, జిల్లాపరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ఆదేశాల మేరకు మంథని పట్టణంలోని బీపీ మండల్ విగ్రహాలను పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు మండల్ చైర్మన్గా ఉన్న బీపీ మండల్ బీసీల కోసం ఎంతో ఆరాటపడ్డాడని గుర్తు చేశారు. ఆనాటి ప్రభుత్వాలతో బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటం చేశారని ఆయన తెలిపారు. సర్ధార్ సర్వాయి పాపన్న స్పూర్తి కల్గిన జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ మంథని ప్రాంతంలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీవర్గాల అభ్యున్నతి కోసం ఆరాటపడుతున్నాడని, ఈ క్రమంలోనే ఆనాడు బీసీల కోసం పోరాటం చేసిన మహనీయుడు బీపీ మండల్ గురించి తెలుసుకుని ఆయన స్వస్థలానికి వెళ్లి ఆయన చరిత్రను తెలుసుకున్నారని అన్నారు.మహనీయుల చరిత్రను చాటి చెప్పే క్రమంలో రాష్ట్రంలో, మంథని ప్రాంతంలో బీపీ మండల్ గురించి ఎవరికి తెలియదని, సమాజానికి బీపీ మండల్ చరిత్రను చాటిచెప్పిన ఘనత జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్కే దక్కిందన్నారు. మహనీయుల స్పూర్తితో ప్రతి ఒక్కరుముందుకు సాగాలని, పుట్ట మధూకర్కు అండగా నిలిచి ఆశీర్వాదం అందజేయాలని, రాబోయే ఎన్నికల్లో బారీ మెజార్టీతో గెలిపించుకుని అసెంబ్లీకి పంపించాలని ఆయన ఈసందర్బంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ శంకర్, జెడ్పీటీసీ తగరం సుమలత పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షుడు కొట్టే రమేష్, కౌన్సిలర్లు వీకే రవి, కుర్ర లింగయ్య, సీపతి బానయ్య, పట్టణ అధ్యక్షుడు బత్తుల సత్యనారాయణ, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల గట్టయ్యతో పాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టా భూమిలోకి వచ్చి దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**- అధికార పార్టీ ముసుగులో అరాచకం**



**మంథని( ప్రశ్న న్యూస్ )** అధికార టిఆర్ఎస్ పార్టీ ముసుగులో తమ పొలంలోకి వచ్చి దాడికి దిగబడ్డ జంగపల్లి రాము పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని జంగాపల్లి రాజమల్లు పేర్కొన్నాడు. శుక్రవారం మంత్రపురి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తాను ముత్తారం (మంథని) మండలం, కేశనపల్లి గ్రామానికి చెందిన చాకలి కులానికి చెందిన సన్నకారు రైతునని జంగపల్లి రాజమల్లు తెలిపారు. గత 20 సంవత్సరాల నుంచి నా సొంత పట్టా సర్వేనెంబర్ 29ఊ /3 విస్తీర్ణం 0.37 గుంటల భూమిలో వరి సాగు చేసుకుంటున్నానని అన్నారు. తాను పూర్తిస్థాయి పట్టాగలిగి కబ్జాలో ఉంటూ కాస్తు చేస్తూ జీవిస్తున్నానని అన్నారు. తన సొంత పట్టా భూమి 37 గుంటలలో 20 గుంటలు తనదని అధికార పార్టీకి చెందిన జంగపల్లి రాము తన వ్యవసాయ పనులకు ఆటంకం కలిగిస్తున్నాడని వాపోయాడు. తనకు చెందిన భూమిలో భూమి ఎక్కువగా ఉన్నదని ఆ భూమిని తన స్వాధీనం చేయాలని గత కొన్ని ఏళ్లుగా తనను ఇబ్బందుల పాలు చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈనెల 22న తన భార్య కూలీలతో కలిసి నాటు వేయడానికి సర్వేనెంబర్ 29ఊ/3లోకి తీసుకురాగా జంగపల్లి రాము నాటు వేసే కూలీలను అడ్డుకొని భార్యాభర్తలమైన తమపై కారంపొడి చల్లి విచక్షణ రహితంగా కొట్టారని కన్నీళ్ల పర్యంతమయ్యాడు. పొలం వద్ద తమపై జరిగిన దాడిని ముత్తారం (మంథని) పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. దాడి జరిగిన సమయంలో సాక్షులు ఉంటే తీసుకురావాలని పోలీసులు అంటున్నారని జంగపెల్లి రాముకు భయపడి సాక్ష్యం చెప్పడానికి ఎవరూ ముందుకు రావడం లేదని అన్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి దాడి జరిగిన సంఘటనపై విచారణ జరిపి దాడికి కారకులైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని జంగపల్లి రాజమల్లు కోరుతున్నాడు.

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ హేమదుర్గ మాత ఆలయ 23వ వార్షికోత్సవ వేడుకలు

**- పూజలో పాల్గొన్న బిఆర్ఎస్ స్టేట్ జనరల్ సెక్రటరీ బండి రమేష్**

**- వరలక్ష్మి వ్రతం కావడంతో హెూమాలు,అర్చనలు నిర్వహించిన బండి రమేష్ దంపతులు.**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం, మియాపూర్ లోని శ్రీ శ్రీ శ్రీ హేమదుర్గ మాత ఆలయ 23వ వార్షికోత్సవ వేడుకలను బిఆర్ఎస్ స్టేట్ జనరల్ సెక్రటరీ బండి రమేష్ ఘనంగా నిర్వహించారు. 23 ఏళ్ళ కిత్రం బండి రమేష్ కుటుంబం ఈ దేవాలయాన్ని మియాపూర్ లో నిర్మించి గుడికి సంబందించిన ప్రతి కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ ఆలయానికి బండి రమేష్ ఆలయ ధర్మకర్తగా వ్యవహరిస్తున్నారు. శుక్రవారం వరలక్ష్మి వ్రతం కావడంతో శ్రీ హేమదుర్గ మాత ఆలయంలో తెల్లవారు జామునుంచి మధ్యాహ్నం వరకు శ్రీ శ్రీ శ్రీ హేమదుర్గ మాత ఆలయంలో బండి రమేష్ దంపతులు ప్రత్యేక పూజలు, హెూమాలు,అర్చనలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో ఈ ఆలయంలో పెద్ద పూజా కార్యక్రమాలు చేసి 3 వేల నుంచి 5 వేల మందికి అన్న దానం చెయ్యడం ఆనవాయితీగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు, మియాపూర్ కాలనీ వాసులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని ప్రసాదాలు స్వీకరించారు.

## బాక్స్ డ్రైన్ పనులను పరిశీలించిన -కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారనగర్ నాలా నుండి మస్జిద్ వరకు రూ. 2 కోట్ల వ్యయంతో చేపడుతున్న బాక్స్ డ్రైన్ పనులను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బాక్స్ డ్రైన్ పనులు పూర్తి అయితే లింగంపల్లి, తారానగర్ పలు కాలనీలు ముంపు సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత జిహెచ్ఎంసి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ అధికారి ఏఈ సునీల్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, కటిక రాంచందర్, గడ్డం రవి యాదవ్, పురం విష్ణు వర్ధన్ రెడ్డి, గోపాల్ యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, అజీమ్, సుభాష్ రాథోడ్, రాజ్ కుమార్, రమేష్, మహేష్ చారీ, వడ్డే శ్రీనివాస్, పట్లోల నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఏర్పాటు చేసిన వన్ జీరో స్పోర్ట్స్ నెస్ట్ ను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల స్నేహభావం పెంపొందుతుందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. హుడా ట్రేడ్ సెంటర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వన్ జీరో స్పోర్ట్స్ నెస్ట్ ను ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ క్రీడలు దేహదారుఢ్యానికి దోహదం చేస్తాయన్నారు. అంతేకాకుండా ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడి, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఓటమి గెలుపునకు నాంది పలుకుతుందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా కొద్దిసేపు క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రాజేష్, పురం విష్ణు వర్ధన్ రెడ్డి లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుద్ యాదవ్, పురం విష్ణువర్ధన్ రెడ్డి, గడ్డం రవి యాదవ్, గోపాల్ యాదవ్, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, సుభాష్ రాథోడ్, సురేష్ రాథోడ్, రమేష్, అజీమ్, కిషోర్, పట్లోల నర్సింహా, నిర్వాహకుల కుటుంబ సభ్యులు శాంసన్, నాగేశ్వర్ రావు, టీ బీ గిరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మి ఆలయంలో వరలక్ష్మి వ్రతం

**- దేదీప్యమానంగా అమ్మవారి అలంకరణ**



**మంథని( ప్రశ్న న్యూస్ )** నిజ శ్రావణమాసంలో వచ్చిన మొట్టమొదటి వరలక్ష్మి శుక్రవారం సందర్భంగా మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని చూడముచ్చటగా అలంకరించారు. అనేక రకాల పుష్పాలతో అలంకరించిన అమ్మవారిని చూసిన భక్తులు ముద్దులయ్యారు. తెల్లవారుజామున అమ్మవారికి వేదోక్తంగా ప్రత్యేక అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు పసుపు కుంకుమ సారే గాజులు పువ్వులు సుగంధ ద్రవ్యాలను సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. అలాగే ఆలయంలోని మండపంలో అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు ఎన్నడు లేని విధంగా భక్తులు అధిక సంఖ్యలో దర్శనం కొరకు రావడంతో ఆలయంలో పండుగ వాతావరణం నెలకొంది మంథని శ్రీ మహాలక్ష్మి ఆలయం ఎంత విశిష్టత కలిగి ఉంది. వరలక్ష్మి శుక్రవారం పురస్కరించుకొని ఆలయంలో దీపాలంకరణతో పాటు రాత్రి ప్రత్యేక భజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వహణ కోరారు.

## బీసీ ఎంబీసీ బంధు పథకం

# లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**- ప్రభుత్వ విప్ గాంధీ తో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతోందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీసీ, ఎంబీసీ బంధు పథకం కోసం ఎంపిక చేసిన లబ్ధిదారులకు మూడు వందల లక్షల రూపాయల విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తో కలిసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కులవృత్తులకు జీవం పోయడంతో పాటుగా ప్రతి కార్మికుడు కార్మికుడిగా మిగిలి పోకుండా యజమాని కావాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేద కుటుంబాలకు బీసీ బంధు పథకం ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తదితర డివిజన్ కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈగలపెంట జన్ కో కాలనీలో భారీ నాగుపాము





శ్రీశైలం (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రం టీఎస్ జన్ కో కాలనీలోని ఓ గృహంలో భారీ స్థాయిలో ఉన్న నాగుపాము చొరబడింది . గృహంలో ఉన్న యజమానులు మహిళలు పామును చూసి భయాందోళనలకు గురయ్యారు శ్రీశైలం మండలంలో నివసిస్తున్న స్నేక్ క్యాచర్ రాజా కు స్థానికులు సమాచారం ఇవ్వడంతో విషయం తెలుసుకున్న రాజా హుటాహుటిన ఈగలపెంట జన్ కో కాలనీకి చేరుకుని చాకచక్యంగా నాగుపామును పట్టుకున్నాడు. దీనితో జన్ కో కాలని వాసులు ఊపిరిపీల్చుకున్నారు. మండలంలో ఎక్కడైన విష పూరితమైన పాములు గృహాలలోకి వెలితె వెంటనే స్నేక్ క్యాచర్ రాజా అక్కడకు వెళ్లి పాములను పట్టుకుని దగ్గరలోని అడవిలో విడిచిపెడుతుంటాడు రాజా కు స్థానికులు నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి ఎటువంటి పామునైన చాకచక్యంగా వ్యవహరించి పట్టుకోవడంలో దిట్టా ఇలాగా స్థానికుల సేవలో రాజా కొనసాగుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.

# ప్రజల అభివృద్ధి పట్టించుకోని ఎమ్మెల్యే - జడ్పీ చైర్మన్

**- 40 ఏళ్లు ఏలిన కాంగ్రెస్ కావాలా? - 4 ఏళ్లకే కోట్లు సంబంధించిన బిఆర్ఎస్ కావాలా?**

**- లక్షల రూపాయల జీతాన్ని వదులుకొని ప్రజాసేవ చేయడానికి వచ్చిన సునీల్ రెడ్డి కావాలా**

**- అస్సాం ధౌర బిజెపి ఎమ్మెల్యే సుశాంత్**



**మంథని( ప్రశ్న న్యూస్ )** ప్రవాసి ఎమ్మెల్యే సంపర్క్ అభియాన్ కార్యక్రమం మండల అధ్యక్షులు వీరబోయిన రాజేందర్, పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి ఆధ్వర్యంలో మంథని పట్టణలో అస్సాం ఎమ్మెల్యే సుశాంత్ మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ అన్న మంథని పట్టణ,మండలాలకు సంబందించిన మండల కమిటీ,పట్టణ కమిటీ శక్తి కేంద్ర ఇంచార్జ్ లు, సీనియర్ నాయకులతో పాటు బూత్ అధ్యక్షులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం సుశాంత్ మాట్లాడుతూమన దేశాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు.ఫసల్ భీమా, ఆయుష్ మాన్ భరత్, అవాస్ యోజన వంటి పథకాలు తెలంగాణ లో వస్తే ప్రజలు అందరూ మోదీకి ఓటు వేస్తారని దుర్బుద్ధితో కెసిఆర్ అడ్డుకుంటున్నారని విమర్శించారు. మంథని నియోజకవర్గంలోని ప్రజలను పట్టించుకోని 40 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం అదేవిధంగా ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసి వందల వేల కోట్ల పడగలెత్తి 9 సంవత్సరాలు పరిపాలిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం పుట్ట మధు ఏనాడు తపన పడలేదు సరి కదా, నియోజకవర్గం లో దళితుల పైన దాడులు పెరిగాయని అన్నారు. మంథని నియోజకవర్గంలో రాయలసీమను తలదన్నే విధంగా ఫ్యాక్షన్ రాజకీయాలతో గ్రామాలలోని ప్రజలను భయాందోళనకు గురి చేసే విధంగా రాజకీయం నడుపుతున్నారని తెలిపారు. అదేవిధంగా కెసిఆర్ ప్రభుత్వం దళితులకు మూడు ఎకరాల, భూమి ఇస్తానని, దళిత ముఖ్య మంత్రి అని చేపి మోసం చేశారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర కొరకు జీవితాలు త్యాగం చేసి కొట్లాడిన సునీల్ రెడ్డికి 2014 లో టికెట్ ఇవ్వకుండా డబ్బులకు టికెట్ అమ్ముకున్నారని విమర్శించారు. కెసిఆర్ నిజమైన ఉద్యమ కారుడు సునీల్ రెడ్డిని గెలిపించండని పిలుపునిచ్చారు. తెలంగాణ కోసం ఎలాంటి పోరాటం చేయని ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్ పదవులు అనుభవిస్తున్నారన్నారు. వందల కోట్ల అవినీతి ఆరోపణలు ఎదురుకుంటున్న పుట్ట మధును మళ్ళీ గెలిస్తే వేల కోట్లు సంపాదిస్తాడు. నాలుగు సార్లు ఎమ్మెల్యే అయిన శ్రీధర్ బాబు మంత్రిగా పని చేసి కూడా ఈ ప్రాంతంలో ఒక్క హాస్పిటల్, మెడికల్ కాలేజీ నిరుద్యోగుల కోసం ఈ ప్రాంత రైతుల కోసం పరిశ్రమలు తీసుకురాలేదన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇండ్ల పేరుట గ్రామాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు నిరుపేదల పేరిట ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు ఎత్తుకొని భారీ అవినీతికి పాల్పడ్డారని ఈ అవినీతి సి బి సి ఐ డి విచారణలో కూడా తేలిందని ఇలాంటి అవినీతి అసమర్థ కాంగ్రెస్ నాయకులను నమ్మి ఓటేస్తే గ్రామాలలో ఉన్న నిరుపేదల పేరిట మరిన్ని భారీ స్కామ్ లు చేసే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా కాళేశ్వరం బ్యాక్ వాటర్ ద్వారా నష్టపోయిన రైతాంగానికి శాశ్వత పరిష్కారం చూపించక కనీసం ప్రభుత్వం ద్వారా ఒక రూపాయి నష్టపరిహారం ఇప్పించక రైతులను అరిగోసపుచ్చుకుంటున్న ఈ బిఆర్ఎస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ఈ మంథని నియోజకవర్గం రైతాంగం తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పి లక్షలాది రూపాయల జీతాన్ని వదులుకొని ప్రజాసేవయే లక్ష్యంగా పనిచేస్తున్న వివాద రహితుడు బిజెపి రాష్ట్ర నాయకులుచందుపట్ల సునీల్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు. ఈసారి తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని బిజెపి ప్రభుత్వంలో ఇప్పటికే రైతులకు మహిళలకు నిరుద్యోగులకు విద్యార్థులకు కేంద్రం ద్వారా అనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయని అన్నారు. మంథనిలో బిజెపి అభ్యర్థి సునీల్ రెడ్డి గెలవడం ద్వారా ఈ నియోజకవర్గ రైతాంగానికి ప్రభుత్వం ద్వారా మరిన్నిసేవలు చేసి చేయించే విధంగా అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమం అనంతరం మంథని పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యకర్తల బైక్ ర్యాలీ పాత పెట్రోల్ బంక్ నుండి అంబేద్కర్ చౌరస్తా గుండా మంథని పట్టణ పురవీధులలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్ రావు, కో కన్వీనర్ నాంపల్లి రమేష్,అధికార ప్రతినిధి పోతారవేని క్రాంతికుమార్, పోగ్రామ్ కన్వినర్ ఎడ్ల సదశివ్, బి ఎస్ ఏ నియోజకవర్గ ఇంచార్జ్ చిలువేరి సతీష్, మండల ఇంచార్జ్ తోట మధుకర్ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువ నాయకులు పాల్గొన్నారు.

# బీసీల ఆర్థిక స్వావలంబనకే బీసీ బంధు -ప్రభుత్వ విప్ గాంధీ

**- బీసీ బంధు నిరంతర ప్రక్రియ. - లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే ఆరికేపూడి గాంధీ.**

**- సబ్బండ వర్గాల అభివృద్ధే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం. - కుల వృత్తులకు పునరుజ్జీవనం బీసీబంధు.**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజక వర్గంలో బీసీ బందు పథకం ద్వారా మంజూరైన 300 మంది లబ్ధిదారులకు 3 కోట్ల రూపాయల విలువైన ఆర్థిక సహాయం చెక్కుల రూపేణా అందచేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ బీసీ బంధు నిరంతర ప్రక్రియ: ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని బిసి, ఎంబీసిల చేతి వృత్తిదారులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ను శుక్రవారం మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ విమల దేవి,అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నీరజ రెడ్డి, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రమేశ్, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, జగదీశ్వర్ గౌడ్, శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్,నార్నె శ్రీనివాసరావు,మంజుల రఘునాథ్ రెడ్డి, శ్రీమతి రోజాదేవి రంగరావులతో కలిసి 300 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ప్రభుత్వ విప్ శ్రీ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీబంధు ద్వారా కుల వృత్తులకు పునర్జీవనం చేసారాని, కూనరిల్లిన కులవృత్తిదారులకు ఆసరాగా ఉంటుందని ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద మనసుతో బీసీ బంధు పథకాన్ని ప్రవేశపెట్టినట్లు, బీసీ బంధు నిరంతర ప్రక్రియ అని, బీసీల ఆర్థిక స్వాలంబనే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది అని, ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు.పూర్తి పారదర్శకతతో లబ్ధిదారుల ఎంపిక జరిగినది అని,ప్రతి పైసాను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోండి,ఆర్థిక స్వాలంబన,పొందండి, దేశంలొని మొట్టమొదటిసారిగా బీసీల ఆర్థిక స్వావలంబన, కులవృత్తుల పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ బందు పథకం ప్రవేశపెట్టారని, ఎంపికైన ప్రతి లబ్ధిదారునికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందిస్తూ వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నామని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు. ఇల్లు లేని నిరుపేదల కోసం సొంత ఇంటి స్థలం ఉన్నవారికి ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని, అతి



త్వరలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. మైనారిటీ బంధు ద్వారా అర్హులైన వారికి అందచేయడం జరుగుతుంది అని, ముఖ్యమంత్రి సహాయ నిధి, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు తదితర పథకాల ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తున్నామని ప్రభుత్వ విప్ గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు , బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, వార్డ్ మెంబెర్లు, ఏరియా కమిటీ ప్రతినిధులు,ఉద్యమకారులు ,బీఆర్ఎస్ పార్టీ అనుబంధాల సంఘాల ప్రతిధులు,కాలనీ వాసులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం లో వైభవంగా సామూహిక

# వరలక్ష్మీ వ్రతములు ఏర్పాట్లు: ఈఓ ఎస్ లవన్న

**- ధర్మప్రచారంలో భాగంగా ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు**

**- సామూహిక వరలక్ష్మీవ్రతంలో పాల్గొన్న 1000 మందికిపైగా ముత్తైదువులు**

**- వ్రతంలో పాల్గొన్నవారందరికీ శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం మరియు అన్న ప్రసాదాల ఏర్పాట్లు చేసిన అధికారులు.**

**శ్రీశైలం (ప్రశ్న న్యూస్)** ధార్మిక కార్యక్రమాల నిర్వహణలో భాగంగా దేవస్థానం శ్రావణ రెండవ శుక్రవారమైన ఈ రోజు ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించింది.ఆలయ ఉత్తరద్వారం ఎదురుగా ఉన్న చంద్రవతి కల్యాణమండపంలో ఈ వ్రతాలను ఏర్పాటు చేయడం జరిగింది.కాగా ఈ వ్రతాలకు కావలసిన పూజాద్రవ్యాలన్నింటినీ దేవస్థానమే సమకూర్చింది. వ్రతకార్యక్రమంలో పాల్గొనే ప్రతీ ముత్తైదువల కోసం వేరు వేరుగా కలశాలను నెలకొల్పి శాస్త్రోక్తంగా ఈ వ్రతం జరిపించబడింది.సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ వ్రతంలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజ నిర్వహించబడింది. తరువాత వేదికపై వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.అనంతరం వరలక్ష్మీ వ్రతంలో భాగంగా భక్తులందరిచేత విడివిడిగా కలశస్థాపన చేయించి. వరలక్ష్మీదేవి సమంత్రకంగా ఆవహింపచేయడం జరిగింది. తరువాత శ్రీసూక్త విధానంలో వ్రతకల్పపూర్వకంగా వరలక్ష్మీ దేవివారికి షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి. అనంతరం ఆలయ అర్చకులు వ్రతకథను పఠించి వ్రతమహిమా విశేషాలను భక్తులకు తెలియజేశారు. నీరాజన మంత్రపుష్పాలను జరిపి వ్రతసమాప్తి చేయబడింది. అదేవిధంగా వ్రతాన్ని జరిపించుకొనే ముత్తైదువులందరికి అమ్మవారి శేషవస్త్రాలుగా రవికవస్త్రం, పూలు, గాజులు, శ్రీశైలప్రభ మాసపత్రిక ప్రసాదాలు అందజేయబడ్డాయి.వ్రతం చేసుకున్న ముత్తైదువులందరికీ వారు ధరించేందుకు వీలుగా శ్రీస్వామిఅమ్మవార్ల కైలాస కంకణాలు కూడా అందజేయడం జరిగింది.వ్రతానంతరం ముత్తైదువులందరికీ ప్రత్యేక క్యూలైన్ ద్వారా స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించబడింది. దర్శనానంతరం దేవస్థానం అన్నపూర్ణ భవనం నందు ముత్తైదువులందరికీ అన్నప్రసాదాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఎస్. లవన్న దంపతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈఓ ఎస్ లవన్న మాట్లాడుతూ మన వైదిక సంప్రదాయంలో శ్రావణ మాసాన వరలక్ష్మీవ్రతాన్ని ఆచరించడం సంప్రదాయంగా వస్తున్నదని అన్నారు. ఈ శ్రావణమాసం సర్వదేవతా ప్రీతికరంగా చెప్పబడుతోందన్నారు. ధార్మిక కార్యక్రమాల నిర్వహణలో భాగంగా దేవస్థానం ఈ వరలక్ష్మీవ్రతాలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ సామూహిక వరలక్ష్మీ వ్రతంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొనడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు.ఈ వ్రతాన్ని స్వయంగా పరమేశ్వరుడే పార్వతీదేవికి తెలియజేసినట్లుగా చెప్పబడుతోందన్నారు. వర అంటే " శ్రేష్ఠమైన, ఉన్నతమైన అనే అర్థాలు ఉన్నాయన్నారు. ఈ వరలక్ష్మీ ఆచరణ వలన శ్రేష్ఠమైనవి, ఉన్నతమైనవి మనకు లభిస్తాయి కాబట్టే ఈ వ్రతానికి వరలక్ష్మీ వ్రతం అనే పేరు వచ్చిందని తెలిపారు. వరలక్ష్మీ వ్రత ఆచరణ వలన మనకు సకల సంపదలు లభిస్తాయని తెలిపారు. సాధారణంగా చాలా మంది ధన దాన్యాదులనే సంపద అని అనుకుంటూ వుంటారు. కానీ ఉత్సాహం, ఆనందం, శాంతం, శోభ, ఆరోగ్యం, ఆయువు, కీర్తి, ప్రతిష్ట, శక్తి, సామర్థ్యం మొదలైనవన్నీ సంపదలుగానే చెప్పబడుతున్నాయన్నారు..మహాశక్తి స్వరూపిణి జ్యోతిర్లింగ స్వరూపుడైన,శ్రీమల్లికార్జునస్వామివారు శ్రీభ్రమరాంబాదేవివారు స్వయంవ్యక్తంగా వెలసిన శ్రీశైల మహాక్షేత్రంలో వరలక్ష్మీవ్రతాన్ని జరిపించుకునే వారందు కూడా ఎంతో అదృష్టవంతులన్నారు. అందరికీ శ్రేయస్సు కలుగుతుందన్నారు.ఇంకా మాట్లాడుతూ భూమండలానికి నాభిస్థానంగా చెప్పబడుతున్న శ్రీశైల మహాక్షేత్రములో ఏ పుణ్యకార్యం చేసినా వెయింతల ఫలితం




లభిస్తుందన్నారు. అందుకే ఈ క్షేత్రములో ఆచరించే పూజాదికాలు, జప, ధ్యాన, పారాయణలు మొదలైనవన్నీ కూడా విశేషఫలితాన్నిస్తాయి.ఈ కార్యక్రమములో అర్చకస్వాములు, వేదపండితులు, ధర్మకర్తల మండలి సభ్యులు మేరాజోత్



హనుమంతునాయక్, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు మురళీధరరెడ్డి, సహాయ కార్యనిర్వహణాధికారులు,ఐ.ఎన్.వి. మోహన్, ఎం. హరిదాసు,, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరికలకు ఫుల్‌స్టాప్

**తొందరపాటేనా**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముందస్తు టికెట్ల ప్రకటన తొందరపాటు నిర్ణయమే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. సొంత పార్టీ నేతలతోపాటు ఎమ్మెల్యే టికెట్ లభించిన వారు కూడా ఇంత ముందు ప్రకటించడం సరికాదంటున్నారు. మూడు నెలలు క్యాడర్‌ను మెయింటేన్ చేయాల్సి రావడంతో తమ ఖర్చు తడిసి మోపెడవుతుందని భావిస్తున్నారు. మరోవైపు ఆశావహులను పొమ్మనలేక పొగబెట్టినట్లే అని మరికొందరు పేర్కొంటున్నారు.

# ఆ తప్పిదమే కారణం

అరుణ్ కుమార్ మహంత.. క్షేత్ర స్థాయిలో మరమ్మతులు చేయించారని తెలిపింది. ఈ విషయాన్ని భువనేశ్వర్‌లోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానానికి వివరాలు వెల్లడించింది. రైలు దుర్ఘటనకు సంబంధించి సీబీఐ అరెస్టు చేసిన ముగ్గురిలో ఒకరైన అరుణ్ కుమార్ మహంత.. బెయిల్ కోసం సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా శుక్రవారం విచారణ జరిగింది. అయితే అరుణ్ కుమార్ మహంతకు బెయిల్ ఇవ్వొద్దని కోర్టుకు సీబీఐ విజ్ఞప్తి చేసింది. బాలేశ్వర్‌లోని బహానగా బజార్ స్టేషన్ సమీపంలో రైలు ప్రమాదం జరిగిన 94 వ క్రాసింగ్ లెవెల్ గేట్ వద్ద మరమ్మతు పనులు అరుణ్ కుమార్ మహంత నేతృత్వంలోనే జరిగాయని కోర్టుకు సీబీఐ వివరించింది. అయితే ఈ పనులు చేపట్టేందుకు అరుణ్ కుమార్ మహంత.. తన ఉన్నతాధికారి అయిన సీనియర్ డివిజినల్ ఇంజినీర్ నుంచి అనుమతులు గానీ.. సర్క్యూట్ చిత్రంగానీ తీసుకోలేదని తెలిపింది. గేట్ నెంబరు 79 వద్ద మరమ్మతులకు ఉపయోగించిన సర్క్యూట్ చిత్రం ఆధారంగానే మరమ్మతులు చేసినట్లు దర్యాప్తులో తేలిందని పేర్కొంది. అయితే ఆ పనులు జరుగుతున్నపుడు అరుణ్ కుమార్ మహంత అక్కడే ఉన్నారని అందుకే ఆయనకు బెయిల్ ఇవ్వొద్దని కోరింది. అయితే అరుణ్ కుమార్ మహంత తరఫు న్యాయవాది కూడా కోర్టులో వాదనలు వినిపించారు. లెవెల్ క్రాసింగ్ గేట్ సరిగా పని చేయడం లేదని ఉన్నతాధికారులకు చెప్పినా పట్టించులేదని తెలిపారు. మెయింటెనెన్స్ పనులను బయటి వారికి అప్పగించారని.. అందుకే ప్రమాదానికి అరుణ్ కుమార్ మహంతను బాధ్యుడిగా చేయడం తగదని పేర్కొన్నారు. అయితే ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు.. మహంతకు బెయిల్ నిరాకరించింది. సిగ్నల్, ఇంటర్‌లాకింగ్ ఇన్‌స్టాలేషన్లను పరీక్షించడం, మార్పులు చేయడం మహంత పనేనని తెలిపింది. ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగానే పనిచేయాల్సి ఉండేదని అభిప్రాయపడింది. విధుల్లో నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగి అంతమంది ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని పేర్కొంది. ప్రస్తుత ఆధారాల ప్రకారం ప్రమాదానికి ప్రధాన కారణం అరుణ్ కుమార్ మహంతనే అని భావిస్తున్నట్లు కోర్టు వెల్లడించింది.

# అంతలోనే ఎంతమార్పు

ఉన్న స్థలంలో మసీదును, చర్చిని కూడా నిర్మించారు. శుక్రవారం నల్లపోచమ్మ ఆలయం పూర్ణాహుతి కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, సీఎం కేసీఆర్ లు పాల్గొన్నారు. అనంతరం సర్వమత ప్రార్థనల్లోనూ కేసీఆర్ , గవర్నర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రసంగించారు. సచివాలయంలో మతసామరస్యాన్ని నెలకొల్పినట్టుగా చెప్పారు. గుడి, మసీదు, చర్చి ఒకే దగ్గర నిర్మించినట్టుగా తెలిపారు. నల్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు గవర్నర్, సీఎం.అనంతరం చర్చిని ప్రారంభించారు. చర్చిలో కేక్ ను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ , సీఎం కేసీఆర్ కట్ చేశారు.మసీదును ప్రారంభించిన తర్వాత ప్రార్థనల్లో గవర్నర్, సీఎం పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ సచివాలయ భవనాన్ని కేసీఆర్ దగ్గరుండి గవర్నర్‌కు చూపించారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# జగన్‌కు 48 గంటల టైం

నాశనం చేశారన్నారు. ఎన్జీటీ, సుప్రీంకోర్టు తీర్పును కూడా పట్టించుకోకుండా తవ్వకాలు చేస్తున్నారన్నారు. ఇసుక రీచ్‌లలో ఒక మీటర్ కంటే ఎక్కువ లోతు తవ్వకూడదు. నీరు ఉన్న చోట ఇసుకను తవ్వకూడదనే నిబంధన ఉంది. అయినా కృష్ణా నదిలోనూ రోడ్లు వేసి ఇసుకను తవ్వేశారన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలు నిలిపివేయాలని ఎన్జీటీ తీర్పు ఇచ్చింది. ఎన్జీటీ ఆదేశాలపై సుప్రీంకోర్టుకు వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తీరుపై ఎన్జీటీ ఆగ్రహం వ్యక్తం చేసిందని గుర్తు చేశారు. అనధికారికంగా 500కుపైగా ఇసుక రీచ్‌లలో దోపిడీ చేశారు. ఇసుకను నల్లబజారులో అధిక రేటుకు అమ్ముకుంటున్నారని మండిపడ్డారు. ఇసుక మాఫియాకు, మోసాలకు ఎందరో బలయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రేమరాజ్ అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. రాజమండ్రిలో ఎస్సీ యువకుడికి శిరోముండనం చేశారు. ఇసుక మాఫియాపై ప్రశ్నించే వారిని పలురకాలుగా వేదించారు. ఎన్జీటీకి వెళ్లిన వారి ఆస్తులపై దాడులు, తప్పుడు కేసులు పెట్టారని మండిపడ్డారు. ప్రజలు ఐదేళ్లు మాత్రమే అధికారం ఇచ్చారని గుర్తించాలని జగన్ ప్రభుత్వానికి హితవు పలికారు.రాష్ట్రాన్ని ఈ దోపిడీ దొంగలకు వదిలిపెడితే మన భవిష్యత్ అంధకారం అవుతుందని, రాష్ట్రం సర్వనాశనం అవుతుందని అన్నారు. ఇసుక తవ్వకాలకు సంబంధించి ఎన్జీటీ కర్రు కాల్చి వాత పెట్టినా వీళ్లకు బుద్ధి రాలేదని విమర్శించారు. ప్రభుత్వానికి ఏమాత్రం జ్ఞానం ఉన్నా, ఎన్జీటీ ఆదేశాలపై వెంటనే ఆత్మపరిశీలన చేసుకోవాలని స్పష్టం చేశారు. కొన్ని సార్లు చిన్న కామెంట్ వల్ల ముఖ్యమంత్రులు రాజీనామా చేసిన ఘటనలు ఉన్నాయని... ఇసుక తవ్వకాల విషయంలో ఇన్ని అభ్యంతరాలు, ఇన్ని ఆదేశాలు వస్తే, ఇన్నిసార్లు తప్పుబడితే మీకు బుద్ధి, జ్ఞానం లేదా? అతడికి బుద్ధి, జ్ఞానం లేకపోతే రాష్ట్రంలో ఉన్న మన ప్రజానీకం ఆలోచించాల్సిన అవసరం ఉందని చంద్రబాబు పిలుపునిచ్చారు.

**పది ప్రశ్నలకు సమాదానాలు చెప్పాలని జగన్‌ను చంద్రబాబు డిమాండ్ చేశారు.**

1. ఈ నాలుగున్నరేళ్లలో ఇసుక తవ్వింది ఎంత... ప్రభుత్వ ఆదాయం ఎంత?
2. జీఎస్టీ ఎంత చెల్లించారు, ఏ సంస్థ పేరున చెల్లించారు?
3. రాష్ట్రంలో ఉన్న ఇసుక నిల్వ కేంద్రాలు ఎన్ని, వాటిల్లో ఉన్న నిల్వలు ఎంత?
4. పర్యావరణ అనుమతులు ఉన్న ఇసుక రీచ్ లు ఎన్ని? ఎన్ని మెట్రిక్ టన్నుల ఇసుక తవ్వకాలకు అనుమతి ఇచ్చింది?
5. ఎన్జీటీ ఆదేశాలను అనుసరించి ఎస్ఈఐఏఏ ఈసీలను రద్దు చేయడం నిజం కాదా?
6. ఎన్జీటీ ఆదేశాలపై సుప్రీంకోర్టుకు వెళ్లినా స్టే ఇచ్చేందుకు నిరాకరించలేదా?
7. ఎన్జీటీ ఆదేశాలు అమలు చేయడంలేదని వేసి ఎగ్జిక్యూటివ్ పిటిషన్ లో ప్రభుత్వాన్ని ఎన్జీటీ తప్పుబట్టింది వాస్తవం కాదా?
8. కమీషన్ రూపంలో ప్రతి నెలా రూ.35 కోట్లు చెల్లించలేక పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రేమరాజ్ ఆత్మహత్య నిజం కాదా?
9. ఒప్పందాలు లేకపోయినా రాష్ట్రంలో నేడు ఇసుక తవ్వకాలు చేస్తుంది ఎవరు?
10. రాష్ట్ర ప్రభుత్వం ఇసుక దోపిడీపై 48 గంటల్లో సమాధానం చెప్పాలి.

**నలభై ఎనిమిది గంటల సమయం ఇస్తున్నామని సమాధానం చెప్పకపోతే ఉద్యమిస్తామని స్పష్టం చేశారు.**

# అక్టోబరులోనే అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్.?

సభ్యుల బృందం తెలంగాణలో పర్యటించేందుకు రెడీ అవుతోంది. అక్టోబరు మొదటి వారంలో రాష్ట్రంలో పర్యటించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ముఖ్యమంత్రి కేసీఆర్ 2018లో ఏడాది ముందుగానే అసెంబ్లీను రద్దు చేసి ఎన్నికలకు వెళ్లారు. 2018 అక్టోబరు 6న షెడ్యూల్, డిసెంబరు 7న పోలింగ్ జరిగింది. ప్రస్తుత గడువు వచ్చే ఏడాది జనవరి 16 వరకు ఉంది. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల అసెంబ్లీలకు గడువు కూడా జనవరిలోనే ముగియనుంది. మిజోరం అసెంబ్లీ గడువు మాత్రం డిసెంబరు 17తో ముగియనుంది.అక్టోబరు, నవంబరు నెలల్లో ప్రభుత్వ సెలవులతోపాటు స్థానిక పండగల సెలవులపైనా కేంద్ర ఎన్నికల సంఘం ఆరా తీస్తోంది. అక్టోబరు, నవంబరు నెలల్లో దసరా, బతుకమ్మ, దీపావళి పండగలు ఉన్నాయ్. ఈ పండుగలను తెలంగాణలో అత్యంతవైభవంగా నిర్వహిస్తారు. ఇవి తప్పా వేరే సెలవులు లేవు. ఎన్నికల జరిగే రాష్ట్రాల్లో కేంద్ర ఎలక్షన్ కమిషన్ పూర్తి స్థాయి బృందం రెండు దఫాలు ఆయా రాష్ట్రాల్లో పర్యటిస్తుంది. షెడ్యూల్ ప్రకటించటానికి ముందు ఒకసారి నామినేషన్ల గడువు ముగిసిన తరవాత ఈ పర్యటనలు చేస్తుంది. ఎన్నికలు నిర్వహించడానికి అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయా లేవా అన్న అంశాలపై క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తుంది. ఎన్నికల సంఘంలోని ఉన్నతస్థాయి అధికారుల బృందం ఇప్పటికే రాష్ట్రంలో పర్యటించింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ రాష్ట్రంలో ముమ్మరంగా సాగుతోంది. నవంబరు 4న తుది ఓటర్ల జాబితాను వెలువరించనున్నారు. డిసెంబరులోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేలా ఈసీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. డిసెంబరు 10లోపు పోలింగ్ ను పూర్తి చేసి వారం రోజుల్లోనే కౌంటింగ్ నిర్వహించేలా కసరత్తు చేసింది. ఎన్నికల పరిశీలకులను నియమించేందుకు అధికారుల గుర్తింపు ప్రక్రియను షురూ చేసింది. కీలక నియోజకవర్గాల్లో ప్రత్యేక పరిశీలకులను నియమించనుంది. అక్టోబరులో రాష్ట్ర పర్యటన సందర్భంగా ఎన్నికల నిర్వహణపై సమీక్షించనుంది. మరోవైపు బీఆర్ఎస్ అధిపతి కేసీఆర్ ఒకేసారి 115 మంది అభ్యర్థులను ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ఆశావహులను దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. బీజేపీ మాత్రం అభ్యర్థుల అన్వేషణలో నిమగ్నమైంది.

## ప్రపంచ స్థాయి ఉన్నత విద్యను

# గిరిజనులకు అందిస్తున్నాం

ఇస్తుందన్నారు. ఏపీలో ద్విభాషా పాఠ్యపుస్తకాలు తీసుకురావడం అభినందనీయమన్నారు. అల్లూరి సీతారామరాజు నడిచిన పవిత్ర నేల ఇది ఏపీ ప్రభుత్వం ఇంగ్లీష్‌కు ప్రాధాన్యత ఇస్తుంది అన్నారు. గిరిజన వర్సిటీతో పేద విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. ఏపీలో అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని.. ఇక్కడ అంతర్జాతీయ కోర్సులు ప్రవేశపెడతామని తెలిపారు.తనను నిరంతరం గుండెల్లో పెట్టుకున్న గిరిజన జాతికి కృతజ్ఞతలు తెలిపారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్. గిరిజన వర్సిటీ మంజూరు చేసినందుకు ప్రధాని మోదీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో గిరిజనులు ప్రపంచంతో పోటీపడతారని.. గిరిజనులు స్వచ్ఛమైన మనసు కలిగినవారన్నారు. తరతరాలుగా గిరిజనులు అభివృద్ధికి దూరంగా ఉన్నారన్నారు. నాలుగేళ్ల పాలనలో ఈ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా గిరిజనులకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ఇప్పుడు ప్రపంచ స్థాయి ఉన్నత విద్యను గిరిజనులకు అందించడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలోని విద్యా రంగంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చామన్నారు. మూడో తరగతి నుంచే సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్ అమలు చేస్తున్నామని ఎనిమిదో తరగతి పిల్లలకు ట్యాబ్‌లు అందిస్తున్నామన్నారు. చదువులను ప్రోత్సహిస్తూ కళ్యాణమస్తు, షాదీతోఫా కార్యక్రమాలు తీసుకువచ్చామని గుర్తు చేశారు. పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో విద్యాదీవెన, వసతిదీవెనను తీసుకువచ్చామన్నారు. అలాగే కురుపాంలో ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజీ రాబోతోందని.. పాడేరులో మెడికల్ కాలేజీ రాబోతోందని తెలిపారు. భోగాపురంలో ఎయిర్‌పోర్టు ఏర్పాటవుతోందని.. గిరిజన విద్య, సాధికారతకు ప్రభుత్వం ఇలా బాటలు వేస్తోందన్నారు.రాజకీయ పదవుల్లో గిరిజనులకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు సీఎం జగన్. గిరిజన ఎమ్మెల్యేను డిప్యూటీ సీఎంను చేశామని.. 4లక్షల 58వేల గిరిజన కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఇస్తున్నామని గుర్తు చేశారు. గిరిజనులకు అల్లూరి, మన్యం జిల్లాలు ఏర్పాటు చేశామని.. గిరిజన ప్రాంతంలో మల్టీ సెస్పాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రజల అకౌంట్‌కే నేరుగా డబ్బుల్ని జమ చేస్తున్నామన్నారు. గిరిజన విశ్వవిద్యాలయం కోసం దత్తిరాజేరు మండలం మర్రివలస, మెంటాడ మండలం చినమేడపల్లి పరిధిలో ఉన్న ప్రభుత్వ,ప్రైవేటు భూమిని ప్రభుత్వం సేకరించింది. విశాఖపట్నం%--%రాయగడ హైవే, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి, విజయనగరం, గజపతినగరం, బొబ్బిలి రైల్వే స్టేషన్లకు దగ్గరగా ఉండేలా స్థలాన్ని ఎంపిక చేశారు. అందుకే భూములిచ్చిన రైతులకు రూ.29.97 కోట్ల పరిహారం చెల్లించగా మౌలిక వసతుల కల్పనకు మరో రూ. 28.49 కోట్లు నిధులు కేటాయిస్తున్నారు. గిరిజన విశ్వవిద్యాలయంలో పీజీలో ట్రైబల్ స్టడీస్, ఇంగ్లీష్, సోషియాలజీ, జర్నలిజం, బయోటెక్నాలజీ, కెమెస్ట్రీ, ఎంబీఏ, ఎంఎస్‌డబ్ల్యూ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. డిగ్రీ స్థాయిలో బోటనీ, కెమిస్ట్రీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, జియాలజీ, టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్, బి.కామ్‌లో ఒకేషనల్ తదితర 14 కోర్సులను అందిస్తున్నారు. అంతేకాదు ఈ వర్సిటీలో స్కిల్ డెవలప్‌మెంట్, ఒకేషనల్, జాబ్ ఓరియెంటెడ్ షార్ట్ టర్మ్ కోర్సులను కూడా అందిస్తారు.

# కాంగ్రెస్ టిక్కెట్లకు ముగిసిన గడువు

కుటుంబానికి ఒక సీటు అన్న నియమానికి అనుగుణంగా దరఖాస్తు చేయలేదు. జానారెడ్డి ఈసారి ఎన్నికల బరిలో నుంచి తప్పుకోగా ఆయనకు బదులుగా జానా కుమారుడు జైవీర్ రెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల18వ తేదీ నుండి ఇవాల్టి వరకు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ల కోసం ధరఖాస్తులను ఆహ్వానించింది. పార్టీ టిక్కెట్ల కోసం ధరఖాస్తులను స్వీకరించింది ఆ పార్టీ. శక్రవారంతో ధరఖాస్తుల స్వీకరణకు గడువు ముగిసింది.

# తుమ్మల నాగేశ్వరరావు కన్నీటి పర్యంతం

చేశారు బీఆర్ఎస్ నేత , మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఖమ్మం జిల్లాలోని తన స్వగ్రామం గొల్లగూడెంలో ఆయన శుక్రవారం అభిమానులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ రాజకీయాలకు స్వస్తి చెబుతానని సీఎం కేసీఆర్‌కు చెప్పానని అన్నారు . జిల్లాతో రాజకీయ అనుబంధాన్ని తెంచుకోవాలనుకుంటున్నానని పేర్కొన్నారు. మీ కోసమే రాజకీయ జీవితం తప్ప నాకు పాలిటిక్స్ అవసరం లేదని తుమ్మల స్పష్టం చేశారు. ఏం చేసినా ఖమ్మం జిల్లా ప్రజల రుణం తీర్చుకోలేనని అన్నారు. గోదావరి జలాలతో మీ పాదాలు కడిగేదాకా రాజకీయాల్లో వుంటానని తుమ్మల స్పష్టం చేశారు. తనకు పదవి అలంకారం, అహంకారం, ఆధిపత్యం కోసం కాదని నాగేశ్వరరావు అన్నారు. తనను మీ గుండెల్లో పెట్టుకుని ఆదరిస్తారనే మీ ముందుకు వచ్చానని పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తానని , జిల్లా ప్రజల కోసం బరిలో దిగుతానని తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఎక్కడా తలవంచేది లేదని.. తన శిరస్సు నరుక్కుంటా తప్ప, తన వల్ల ఎవరూ తలదించుకోవద్దని ఆయన వ్యాఖ్యానించారు. తనను తప్పించారని, కొందరు శునకానందం పొందుతున్నారని తుమ్మల నాగేశ్వరరావు పరోక్ష వ్యాఖ్యలు చేశారు. కానీ ఎక్కడా తలవంచేది లేదన్నారు.

# వామపక్షాల దారెటు.?

దిక్కుతోచని పరిస్థితుల్లోకి వెళ్లినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మునుగోడులో విజయం కోసమే కేసీఆర్ వామపక్షాలతో దోస్తీ చేశాడని పొత్తుల కోసం కాదని చెబుతున్నారు.అయితే వామపక్షాలకు ఇప్పటికీ పలు జిల్లాల్లో ప్రభావం చూపేవిధంగా ఉంది. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో వామపక్షాలు ప్రభావం చూపొచ్చని భావిస్తున్నారు. దీంతో వచ్చే ఎన్నికల్లో ఒంటరిగా బరిలో దిగేందుకు ఆ పార్టీలు యోచిస్తున్నాయి. పార్టీ బలంగా ఉన్న చోట పోటీ చేయాలని భావిస్తున్నారు.ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాలో బలంగా ఉన్న చోట బరిలోకి దిగాలని సీపీఎం, సీపీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే సీపీఐ, సీపీఎం ఎక్కడెక్కడ పోటీ చేయాలో చర్చలు జరుగతున్నట్లు తెలుస్తోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐకి బలమున్న ఐదు స్థానాల్లో పోటీ చేస్తామని ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డ్ చెప్పారు. హుస్నాబాద్ లో కూడా పోటీ చేస్తామని ప్రకటించారు. పొత్తుల కోసం ఎవరితోనూ సంప్రదించాల్సిన అవసరం తమకు లేదని చాడ స్పష్టం చేశారు. బీజేపీ పార్టీని ఓడించడమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తామని చెప్పారు.

# మరణ వాంగ్మూలంపై సుప్రీం సంచలనం

ఈ సందర్భంగా సూచించింది. న్యాయస్థానాలు నిజాయితీని అంచనా వేస్తాయిని, కోర్టు మరణిస్తూ ఇచ్చిన డిక్లరేషన్‌లపై చట్టపరమైన సూత్రంతో వ్యవహరించిందని గుర్తుచేసింది.అలాగే మరణశయ్యపై ఉన్న వ్యక్తి అబద్ధం చెప్పడనే నమ్మకాన్ని ఇది స్పష్టంచేసిందని సుప్రీంకోర్టు తెలిపింది. మరణిస్తున్న వ్యక్తి ఇచ్చే డిక్లరేషన్ నిజం అనే భావన కలిగి ఉందని పేర్కొంది. ఇది పూర్తిగా విశ్వసనీయంగా ఉండాలని, విశ్వాసాన్ని ప్రేరేపించాలని, దాని యథార్థతపై ఏదైనా అనుమానం ఉంటే లేదా రికార్డులో ఉన్న ఆధారాలు మరణిస్తూ ఇచ్చిన వాంగ్మూలం నిజం కాదని చూపిస్తుందని సుప్రీంకోర్టు తెలిపింది. అప్పుడు ఇది ఒక సాక్ష్యంగా మాత్రమే పరిగణించబడుతుందని వెల్లడించింది. కానీ నేరారోపణకు మాత్రమే ఆధారం కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. హత్యకు గురైన వ్యక్తి మానసిక స్థికి సరిగ్గా ఉన్నప్పుడు మాత్రమే మరణిస్తూ ఇచ్చిన వాంగ్మూలాన్ని ఆమోదించవచ్చని సుప్రీంకోర్టు తెలిపింది. తన కుమారుడు ఇస్లాముద్దీన్, ఇద్దరు సోదరులను హత్య చేసిన కేసులో దోషిగా తేలి గత ఎనిమిదేళ్లుగా జైలులో ఉన్న ఇర్ఫాన్ పిటిషన్‌ను జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ జేబీ పార్డివాలా, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారించిన నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.

## కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసేందుకు

# పెద్ద సంఖ్యలో దరఖాస్తులు

**- 119 నియోజకవర్గాలలో భారీగా ధరఖాస్తులు**

**హైదరాబాద్** కాంగ్రెస్ పార్టీనుంచి పోటీ చేయడానికి కావల్సి దరఖాస్తులు పెద్ద సంఖ్యలు వస్తున్నాయి. వివిధ జిల్లాల నుండి కీలక నేతలు, గతంలో పోటీ చేసిన వాళ్లు, ఆశావాహులు, పలువురు పారిశ్రామికవేత్తలు, సోషల్ వర్కర్లు, కుల సంఘాల నేతలు గాంధీభవన్ లో దరఖాస్తు చేసుకున్నారు. ప్రతి నియోజకవర్గానికి సగటున 8-9 మంది వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.

పలువురు నాయకులు ఒకటి కంటే ఎక్కువ నియోజకవర్గాలకు దరఖాస్తు చేసుకున్నారు. ప్రతి రోజు దరఖాస్తులకు గాను గాంధీ భవన్ కు న ఆశావాహులు పోటెత్తుతున్నారు.

**కాంగ్రెస్ పార్టీలో నూతనోత్సాహం** శుక్రవారం నాడు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, పద్మావతి రెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీధర్ బాబు, జగ్గారెడ్డి, సీతక్క, ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి, సిడబ్ల్యుసి సభ్యులు దామోదర రాజా నర్సింహా, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, సర్వే సత్యనారాయణ, బలమూరి వెంకట్ తదితరులు దరఖాస్తు చేసుకున్నారు.మరోవైపు, శుక్రవారం తో దరఖాస్తు గడువు ముగిపింది. గుస్తుంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందరూ వారి వారి నియోజక వర్గాలలో దరఖాస్తు చేసుకున్నారు. జానారెడ్డి ఎక్కడ దరఖాస్తు చేయలేదు.

# జగన్ ది హాలీడేల ప్రభుత్వం

విసిరారు. వారిని టీడీపీ కార్యకర్తలు తరిమికొట్టారు. ఈ సందర్భంగా కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అనంతరం లోకేశ్ పాదయాత్ర షురూ చేశారు. మీర్జాపురం నుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్ర గొల్లపల్లి, మోర్సపూడి, తుక్కులూరు, నూజివీడు మీదుగా పోతిరెడ్డి శివారు విడిది కేంద్రానికి చేరుకుంది.

### పోలవరాన్ని నాశనం చేశారు

చంద్రబాబు గారికి పోలవరం రేంజ్ జగన్ ది మురికి కాలువ రేంజ్. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఏ జాతీయ ప్రాజెక్టు తొందరగా పూర్తి కాలేదు అందుకే పోలవరం బాధ్యత చంద్రబాబు గారు తీసుకొని 72 శాతం పూర్తి చేశారు. కానీ, జగన్ వచ్చి పోలవరాన్ని నాశనం చేశాడు. పోలవరం ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి అవుతుంది అంటే ఒక మంత్రి బుల్లెట్ దిగిందా అంటాడు. ఇంకో మంత్రి అరగంట అంటాడు. పట్టిసీమను జగన్ దండగ అన్నాడు. ఇప్పుడు అదే జగన్ కి దిక్కైంది.

### మోటార్లకు మీటర్లను ఒప్పుకోవద్దు

నూజివీడు మామిడి ప్రపంచం మొత్తం ఫేమస్. మామిడి గిట్టుబాటు కాక రైతులు అంతా పామ్ ఆయిల్ వైపు మళ్లారు. కరోనా కంటే జగనోరా వైరస్ ప్రమాదకరం. రైతు భరోసా 12,500 ఇస్తానని కేవలం 7,500 ఇచ్చి మోసం చేశాడు. ఒక్కో రైతుకి జగన్ చేసిన మోసం రూ.25 వేలు. చింతలపూడి ప్రాజెక్ట్ పూర్తి చేస్తానని జగన్ మోసం చేశాడు. ఇన్ పుట్ సబ్సిడీ లేదు, పంట నష్ట పరిహారం ఇవ్వలేదు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రైతుల మోటార్లుకు మీటర్లు పెట్టాలని సైకో సీఎం ఆలోచిస్తున్నాడు. ఎట్టి పరిస్థితుల్లో వాటిని అంగీకరించొద్దు.

### చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తిచేస్తాం

టీడీపీఅధికారంలోకి వచ్చిన వెంటనే చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుని మొదటి రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తాం. జగన్ పాలనలో డ్రిప్ ఇరిగేషన్ ని నాశనం చేశాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే డ్రిప్ ఇరిగేషన్ అందిస్తాం. రైతు రథాలు, సూక్ష్మ పోషకాలు, ఇతర పనిముట్లు సబ్సిడీలో అందజేస్తాం. మామిడి పంటను ఉపాధి హామీ పథకంతో మొదటి మూడేళ్లు అనుసంధానం చేసే అవకాశం ఉంది. అది కచ్చితంగా చేస్తాం.

### జగన్ ది హాలీడేల ప్రభుత్వం

జగన్ పాలనలో క్రాప్ హాలిడే, పవర్ హాలిడే, ఆక్వా హాలిడే చూస్తున్నాం. జగన్ పాలనలో వ్యవసాయ శాఖ, ఆ శాఖకు మంత్రి ఉన్నారా? అనే అనుమానం వస్తుంది. రైతులు ఇబ్బందుల్లో ఉంటే జగన్ ప్యాలస్ లో పడుకున్నాడు. జగన్ బటన్ కి పవర్ పోయింది. అందుకే బటన్ నొక్కినా డబ్బులు పడటం లేదు. మేం అధికారంలోకి వచ్చాక మామిడి ఉత్పత్తుల ఎక్స్ పోర్ట్ కోసం అవసరమైన డ్రైయర్లు సబ్సిడీలో అందిస్తాం.

### నూజివీడు అన్నా క్యాంటీన్ వద్ద లోకేశ్ సెల్ఫీ చాలెంజ్

ఇది నూజివీడులోని అన్నా క్యాంటీన్. తాను పేదల పక్షమనే చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి అన్నా క్యాంటీన్లను రద్దుచేసి వారి నోళ్లు కొట్టాడు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి లక్షలాది మంది పేదల ఆకలి తీర్చాం. అధికారంతో పాటు పదిమందికి సాయపడే గుణం కూడా ఉన్నవాడే నిజమైన పాలకుడవుతాడు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ ద్వారా లక్షల కోట్లు పోగేసుకుంటున్న జగన్ కు ఆకలిగొన్న అభాగ్యులకు పట్టెడన్నం పెట్టడానికి మాత్రం మనసు రావడం లేదు. ధన దాహంతో ప్రజల రక్తం తాగుతున్న ఫ్యాక్షనిస్టు ముఖ్యమంత్రి జగనాసురుడికి అన్నార్తుల ఆకలి విలువ ఎలా తెలుస్తుంది?

## రెగ్యులర్ చేయాలని జగిత్యాలలో

# ఏఎన్ఎంల వినూత్న నిరసన

**- దీక్షా శిబిరంలోనే ఏఎన్ఎంల వరలక్ష్మి పూజలు**

**- కేసీఆర్ మనసు మారాలని సర్వమత ప్రార్థనలు**

**జగిత్యాల :** గత16 ఏళ్లుగా చాలీచాలని జీతాలతో కాలం వెళ్లదీస్తూ , ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న మహిళ ఏఎన్ఎం లను పర్మనెంట్ చేయడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ మనసు మారేలా చూడాలని జగిత్యాలో ఏఎన్ఎం లు సర్వ మత ప్రార్థనలు చేశారు. శుక్రవారం సర్వీసును క్రమబద్ధీకరించాలానే డిమాండుతో 10 రోజు శుక్రవారం జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న దీక్షా శిబిరంలో అన్ని మతాలు సమానమనే భావనతో పవిత్ర గ్రంథాలైన భగవద్గీత , ఖురాన్, బైబిల్ లను పటిస్తు ప్రత్యేక ప్రార్థనలు చేసి వెంటనే ప్రభుత్వం మాకు అనుకూలమైన నిర్ణయం తీసుకోవాలని ఏఎన్ఎం లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శ్రావణమాసంలో లక్ష్మీ దేవికి పవిత్రమైన వరలక్ష్మివ్రతాలను జరిపి దీక్ష చేస్తున్న చోటనే ఒకరికి ఒకరు పసుపు, కుంకుమ, గాజులు, పండ్లు వాయినాలు ఇచ్చుకుని లక్ష్మీదేవిని పూజించారు. అమ్మ మా నిరసనలకు ఫులిస్టాఫ్ పెట్టి ఉద్యోగాలను పర్మనెంట్ చేస్తే తిరిగి విధుల్లో చేరి ప్రజలకు వైద్య సేవలు చేస్తామని అందుకు మమ్మల్ని దీవించాలని వేడుకున్నారు. ప్రతి సంవత్సరం వరలక్ష్మి వ్రతాన్ని ఇంట్లో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగను ప్రభుత్వ చిన్నచూపు వల్ల లక్ష్మీదేవిని బయట పూజించి మొక్కుకునే పరిస్థితి రావడం బాధాకరమని అమ్మ మమ్మల్ని చల్లంగా చూసి కోర్కె నెరవేరే విధంగా కేసీఆర్ మనసు మార్చి మా ఉద్యోగాలను రెగ్యులరై జ్ చేయాలని ఏఎన్ఎంలు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నీరజ,మేరీ పద్మ,రాజమని, ఎలిజబెత్, శిరీష, ప్రశాంతి, శైలజ, శిరీష, శారద, జమున, స్వరూప, చిలుకమ్మ,సుజాత, విజయ లక్ష్మి, సరోజ, సుగుణ, ఊర్మిల, సమత, రాధ,ప్రశాంతి, సునీత, రమాదేవి,శైలజ, లక్ష్మీకాంత, రజిత, సౌజన్య, పుష్ప, స్వరూప,సుమలత, జ్యోతి,అహల్య, శాలిమున్నిసా, తదితరులు పాల్గొన్నారు

# వెనుకబడిన వర్గాల స్ఫూర్తిప్రదాత బీపీ మండల్

**జగిత్యాల** వెనుకబడిన వర్గాల స్ఫూర్తి ప్రదాత బిందేశ్వరి ప్రసాద్ మండల్ అని బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆయన సేవలను స్మరించుకున్నారు. మండల్ 105 జయంతి సందర్భంగా చైతన్య జూనియర్ కళాశాలలో జగిత్యాల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండల్ జయంతి నిర్వహించారు...ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తన 23 వ యేటా జిల్లా కౌన్సిల్ కి ఎన్నికయ్యాడు. మాదేపుర డివిజన్ లో జీతం తీసుకోకుండా జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ గా పని చేసాడు. అతని రాజకీయ జీవితం భారత జాతీయ కాంగ్రెస్ తో మొదలైంది. 1952 లో మొదటిసారి బీహార్ అసెంబ్లీకి శాసనసభ్యునిగా ఎన్నికయ్యాడు.

అధికార పక్షములో ఉండి బీహార్ లోని బలహీన వర్గాల కుర్మలపై అగ్రవర్ణ రాజపుత్రులు దాడి చేయడాన్ని నిరసించాడు. బిహార్ లో కురుమ వర్గంలో జన్మించి "సోషిత్ దళ్" అనే పార్టీని వెనుకబడిన మరియు దళిత వర్గాల కోసం స్థాపించి బిహార్‌లో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని నెలకొల్పిన మహనీయుడు ఆయన అని కొనియాడారు.రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల గంగాధర్ మాట్లాడుతూ సమాజంలో బీసీలు ఎదుర్కొంటున్న వివక్షతను ఎదురించి ముఖ్యమంత్రి పీఠాన్ని సైతం వదులుకున్న వెనుకబడిన వర్గాల పక్షపాతి ఆయన అన్నారు. లోక్ సభ సభ్యుడిగా జనతా ప్రభుత్వంలో రెండో జాతీయ బీసీ కమిషన్ సభ్యుడిగా, బీసీల స్థితిగతులపై విస్తృత అధ్యయనం చేసి 40 ప్రతిపాదనలతో నివేదికను సమర్పించారన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఓబీసీ రిజర్వేషన్లు 27శాతం సాధించారని, ఇంకా అనేక సిఫారసులను నేటికీ కేంద్ర ప్రభుత్వాలు అమలు చేయకపోవడం దారుణమని వారన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చింతల గంగాధర్ సహా కార్యనిర్వాహక కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పిల్లి బాలకృష్ణ, బీసీ సంక్షేమ విద్యార్థి సంఘం నాయకులు రాహుల్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గా ఎడమల శైలేందర్ రెడ్డి

**జగిత్యాల** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి, ఆదేశాల మేరకు బీజేపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ లు జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ దంత వైద్యులుడాక్టర్ ఎడమల శైలేందర్ రెడ్డి ని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులను ప్రకటించారు.

ఈ మేరకు జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్, శక్తి కేంద్ర ఇంచార్జీ కోటగిరి వినయ్ కుమార్ శాలువా పూలమాలలతో సత్కరించి,అభినందించారు..ఈ సందర్భంగా డాక్టర్ శైలేందర్ రెడ్డి మాట్లాడుతూపార్టీలో క్రియాశీలకంగా పని చేస్తానని పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేస్తానని,క్రమశిక్షణ గా వ్యవహరించి ఎల్లప్పుడూ అందుబాటులో అందరి సహాయ సహకారాలతోపార్టీనీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర ,జిల్లా, మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు..



# 15 ఏళ్ల నిరీక్షణకు తెర జాతీయ అవార్డుపై చంద్రబోస్

నాటు నాటు' పాటకుగానూ అంతర్జాతీయ వేదికపై ఆస్కార్, గో÷-డలెన్ గ్లోబ్ అవార్డులు గెలుచుకున్న ఆయన భారతదేశం ప్రతిష్ఠాత్మకంగా భావించే జాతీయ పురస్కారాన్ని గెలుచుకున్నారు. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో పంజా వైష్ణవ్ తేజ్, రకుల్ జంటగా నటించి 'కొండపొలం' చిత్రంలో 'ధం ధం ధం' పాటకు ఉత్తమ గీత రచన విభాగంలో చంద్రబోస్‌ను జాతీయ పురస్కారం వరించింది. ఆయనకు దక్కిన తొలి నేషనల్ అవార్డ్ ఇది. ఈ సందర్భంగా ఆయన తన ఆనందాన్ని పంచుకున్నారు. 'ఆస్కార్, గోల్డెన్ గ్లోబ్ అవార్డులు గెలుచుకుని రచ్చ గెలిచాను. ఇప్పుడు 'కొండపొలం'లో పాటతో జాతీయ పురస్కారం సాధించి ఇంట గెలిచాను. ఇంత కన్నా ఆనందం ఏముంటుంది. ఈ ఏడాదిలో జీవితమే సఫలమైనట్లు అనిపిస్తుంది. నా ఇన్నాళ్ల శ్రమ ఒక్కసారిగా వెలుగులోకి వచ్చినట్లయింది. ఈ జాతీయ అవార్డు గెలుచుకోవడమన్నది నా 15 ఏళ్ల కల. ప్రతి ఏడాది ఎదురుచూడడం నిరుత్సాహపడడం మామూలు అయిపోయింది. అలా ఎదురుచూడడం కూడా అలవాటైపోయింది. కానీ ఈసారి మాత్రం చాలా సంతోషంగా ఉంది. అంతకుమించి సంతృప్తిగానూ ఉంది. అడవి, మన పర్యావరణం, అది మనకు చే?స మేలు గురించి చక్కటి సాహిత్యం ఈ పాట రాశాను. దాని భావాన్ని, పాటను జ్యూరీ గుర్తించింది. చిన్న సినిమా.. పెద్ద సినిమా అని కాదు..

మనం ఓ పాటను నిజాయతీగా.. నిబద్ధతతో రాస్తే దానికి రావాల్సిన గుర్తింపు దానంతట అదే వస్తుందన్న నమ్మకం మరోసారి నిజమైన సందర్భమిది. అసలు నేను 'ఆర్‌ఆర్‌ఆర్', 'పుష్ప' చిత్రాల్లోని పాటల్లో దేనికైనా అవార్డు వస్తుందనుకున్నా. కానీ ఈ గీతానికి వస్తుందని అసలు ఊహించలేదు. వాస్తవానికి ఈ పాట జనాల్లో ఎక్కువ వినిపించకపోయినా... దీంట్లో పర్యావరణం గురించి ఓ గొప్పతనం ఉంది. ఈ 69వ జాతీయ చలన చిత్ర పురస్కారాల ప్రకటన కార్యక్రమం చూస్తుంటే.. తెలుగు పాటల అవార్డుల వేడుకలా అనిపించింది. ముఖ్యంగా తెలుగు సినిమా సంగీతంలోని నాలుగు విభాగాల్లో సత్తా చాటడం మరింత ఆనందాన్ని కలిగించింది. ప్రస్తుతం నేను 'పుష్ప2' పాటల పనిలో ఉన్నా. ఇప్పటికే మూడు పాటలు రెడీ అయ్యాయి. మరోపాట పూర్తి చేసే పనిలో ఉన్నా' అని తెలిపారు.

# ఘోస్ట్ గా వస్తోన్న శివన్న




కన్నడ సూపర్ స్టార్ డా. శివరాజ్ కుమార్ అలియాస్ శివన్న గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. వందకుపైగా సినిమాల్లో నటించిన ఆయన కన్నడలో తిరుగులేని స్టార్‌డమ్ సంపాదించాడు. ఇటీవలే జైలర్ సినిమాలో కామియోలో కనిపించి అభిమానులను థ్రిల్ చేశాడు. ఇక శివన్న నటిస్తున్న లేటెస్ట్ ఫిల్మ్ 'ఘోస్ట్'. ఇప్పటికే ఈ చిత్రం నుంచి వచ్చిన ఫస్ట్ లుక్, టీజర్‌లు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రం రీలిజ్ డేట్‌ను ఫిక్స్ చేసుకుంది.విజయదశమి కానుకగా.. అక్టోబర్ 19న పాన్ ఇండియా లెవల్లో విడుదల చేస్తున్నట్లు మేకర్స్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. దీనితో పాటు ఒక పోస్టర్‌ను జత చేశారు. ఈ పోస్టర్‌లో శివరాజ్ కుమార్ గన్ పట్టుకుని సీరియస్ లుక్‌లో ఉండగా.. వెన్ షాడోస్ స్పీక్, నో ది ఘోస్ట్ ఇస్ ఆరైవింగ్ (చీకట్లో మాటలు వినిపిస్తున్నాయంటే ఘోస్ట్ వస్తున్నాడని అర్థం) అంటూ క్యాప్షన్ ఇచ్చారు. ఇక ప్రస్తుతం ఈ పోస్టర్ వైరల్‌గా మారింది.



# స్పెషల్ పోస్టర్ తో హీరోయిన్ శివాని నాగరంకు బర్త్ డే విశెస్ తెలిపిన "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" సినిమా టీమ్

సుహాస్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా "అంబాజీపేట మ్యారేజి బ్యాండు". ఈ చిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ సినిమాకు దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహిస్తున్నారు. శుక్రవారం హీరోయిన్ శివాని నాగరం బర్త్ డే సందర్భంగా స్పెషల్ పోస్టర్ ను రిలీజ్ చేసింది చిత్రబృందం. "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" సినిమాలో ఆమె నటిస్తున్న వరలక్ష్మి క్యారెక్టర్ లుక్ ను ఈ బర్త్ డే పోస్టర్ లో రివీల్ చేశారు.వరలక్ష్మి లుక్ చూస్తుంటే ఆమె పాత్ర సినిమాలో పక్కింటి అమ్మాయి క్యారెక్టర్ లా ఉంటుందని తెలుస్తోంది. క్యాజువల్ డ్రెస్ లో ఆమె కాలేజ్ కు వెళ్తున్నట్లు పోస్టర్ లో చూపించారు. హీరో మల్లి లాగే వరలక్ష్మి క్యారెక్టర్ కూడా నేచురల్ ఫీలింగ్ కలిగిస్తోంది. కామెడీ డ్రామా కథతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో మ్యారేజ్ బ్యాండ్ లీడర్ మల్లి క్యారెక్టర్ లో సుహాస్ కనిపించనున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో ఉందీ సినిమా. "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" సినిమా టీజర్ ను త్వరలో రిలీజ్ చేస్తామని మేకర్స్ ప్రకటించారు.నటీనటులు - సుహాస్, శివాని నాగరం, జబర్దస్త్ ప్రతాప్ భండారి, గోపరాజు రమణ తదితరులు

# మహేశ్ సినిమాతో బిజీగా రాజమౌళి

## - అల్లు అర్జున్‌కు అవార్డు రావడంపై ఆనందం




బాహుబలితో పాన్ ఇండియాని ఆర్‌ఆర్‌ఆర్ తో పాన్ వరల్డ్ ని షేక్ చేసిన దర్శధీరుడు రాజమౌళి ట్రిపుల్ తరవాత మహేష్ తో సినిమాను ఫిక్స్ చేసుకున్న విషయం తెలిసిందే. మహేష్ సినిమాకు ఎలా లేదన్నా 3 ఏళ్లు టైం తీసుకునే ఆలోచనలో ఉన్న రాజమౌళి ఆ సినిమా తర్వాత నెక్స్ట్ సినిమా ప్లానింగ్ ఉంటుందని తెలుస్తుంది. మహేష్ తో చేసే సినిమా కూడా రెండు భాగాలుగా ఉంటుందని టాక్. అలా అయితే మరో ఏడాది అంటే నాలుగేళ్ల పాటు రాజమౌళి మహేష్ సినిమా ఉంటుంది. ఇక ఆ తర్వాత జక్కన్న తన లిస్ట్ లో ఒకరిద్దరి హీరోల పేర్లు ఉంచుకున్నాడు. అందులో ఎన్.టి.ఆర్, ప్రభాస్ లు ఉన్నారు. ఆల్రెడీ ఎన్.టి.ఆర్ తో సినిమాలు చేసిన రాజమౌళి మరో సినిమా ప్లానింగ్ ఉన్నట్టు తెలుస్తుంది. మరో పక్క ప్రభాస్ తో కూడా రాజమౌళి సినిమా ఉంటుందని టాక్. అయితే లేటెస్ట్ గా రాజమౌళి అల్లు అర్జున్ తో కూడా సినిమా చేయాలని ఆలోచిస్తున్నాడట. మహేష్ సినిమా తర్వాత మాక్సిమం అల్లు అర్జున్ తోనే జక్కన్న సినిమా ఉండే ఛాన్స్ ఉందట. పుష్ప 1 సినిమాలో తన నటనకు గాను అల్లు అర్జున్ నేషనల్ బెస్ట్ యాక్టర్ అవార్డు అందుకున్నాడు. అల్లు అర్జున్ ని అభినందించిన రాజమౌళి పుష్ప తగ్గేదేలే కంగ్రాట్స్ బన్నీ అని ట్వీట్ చేశారు. అంతకుముందు కూడా అల్లు అర్జున్ సినిమాకు పడే కష్టాన్ని గురించి రాజమౌళి ప్రశంసించారు. సో ఈ సమీకరణాలను చూస్తుంటే అల్లు అర్జున్ తో రాజమౌళి సినిమా త్వరలోనే ఉండబోతుందని అర్థమవుతుంది. రాజమౌళితో అల్లు అర్జున్ కాంబో సినిమా కచ్చితంగా వెరైటీ కంటెంట్ టార్గెట్ టూ ఆస్కార్ అని చెప్పొచ్చు. తన ప్రతి సినిమాలో తన ప్రతి పాత్రతో తెలుగు ఆడియన్స్ ని ఫ్యాన్స్ ని మెప్పిస్తూ వస్తున్న అల్లు అర్జున్.. తన ప్రతి సినిమాతో తన ప్రతి స్టెప్ తో తెలుగు సినిమా స్థాయిని పెంచుతూ వస్తున్న రాజమౌళి ఇలా ఈ ఇద్దరు కలిసి సినిమా చేస్తే మాత్రం రికార్డులన్నీ సైడ్ అయిపోవాల్సిందే. తప్పకుండా ఈ కాంబో సెట్ అయ్యి తెలుగు సినిమా స్టామినా మరోసారి ఇంటర్నేషనల్ లెవెల్ లో రీ సౌండ్ వినిపించాలని ఆడియన్స్ కోరుతున్నారు. మహేష్ తర్వాత అల్లు అర్జున్ ఆ తర్వాత తారక్, ప్రభాస్ రాజమౌళి సినిమాల ఎ÷-లానింగ్ తో ఆడియన్స్ మైండ్ బ్లాక్ అయ్యేలా చేస్తుంది..



# పుష్పకు గ్రీటింగ్స్ చెప్పిన శ్రీవల్లి

## - ఇది పార్టీ టైమ్ అంటూ విషెస్

'పుష్ప: ది రైజ్' చిత్రంలో నటనకు అల్లు అర్జున్ ఉత్తమ నటుడిగా 69వ జాతీయ చలనచిత్ర అవార్డును అందుకున్నాడు. దీంతో ఉత్తమ నటుడి విభాగంలో జాతీయ చలనచిత్ర అవార్డును గెలుచుకున్న తొలి తెలుగు స్టార్‌గా నిలిచాడు. ఈ ప్రత్యేక సందర్భంలో రష్మిక మందన్న తన సహనటుడు అల్లు అర్జున్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ చిత్రంలో పుష్పరాజ్ ని ప్రేమించి పెళ్లాడే ఇష్టసఖి శ్రీవల్లిగా రష్మిక నటించిన సంగతి తెలిసిందే. జాతీయ చలనచిత్ర అవార్డుల్లో అల్లు అర్జున్ ఉత్తమ నటుడిగా అవార్డురావడంపై రష్మిక మందన్న ఆనందం వ్యక్తం చేసింది. ఉల్లాసంగా ఉరుములతో కూడిన చప్పట్లతో నిండిన గదిలో బన్ని ఆనందంతో కన్నీళ్లు పెట్టుకున్న వీడియోను రష్మిక రీషేర్ చేసింది. బన్నీకి హృదయపూర్వక అభినందనలు తెలిపింది. తన సోషల్ మీడియా హ్యాండిల్‌లో 'పుష్పరాజ్.. అసలు తగ్గేదేలే..అభినందనలు.. ఇది పార్టీ టైమ్' అని వ్యాఖ్యానించింది. ఇక పెద్ద తెరపై పుష్పరాజ్ - శ్రీవల్లి రొమాన్స్ ఒక రేంజులో పండిన సంగతి తెలిసిందే. ఆ ఇద్దరి మధ్యా సన్నివేశాలు మాస్ ఆడియెన్ లో గిలిగింతలు పెట్టాయి. జాతీయ అవార్డుపై అల్లు అర్జున్ స్పందన తాజా విక్టరీతో తన్మయానందంలో ఉన్న అల్లు అర్జున్ మొదటి స్పందన సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోలో అల్లు అర్జున్ తన కుటుంబం స్నేహితులతో కలిసి ఉన్నప్పుడు ఎంతో ఎమోషనల్ అయ్యాడు. హర్షధ్వానాల నడుమ అతడు తన తండ్రి, నిర్మాత అల్లు అరవింద్ ను దర్శకుడు సుకుమార్‌లను కౌగిలించుకున్నాడు. బన్ని భార్య స్నేహ కూడా విజయాన్ని ఘనంగా సెలబ్రేట్ చేసుకుంది. అల్లు అర్జున్ నటించిన పుష్ప 69వ జాతీయ చలనచిత్ర అవార్డులలో విజేతగా నిలిచింది.

# బీసీలు అంటే కెసిఆర్‌కు అంత చులకన ఎందుకు.?

- కెసిఆర్ కు హటావో తెలంగాణకు బచావ్
- ఓట్లు బీసీలవి సీట్లు మీవా: మాజీ మంత్రి కృష్ణ యాదవ్
- బీసీలకు అన్యాయం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ
- బీసీల ఓట్లు కావాలి కానీ బీసీలకు సీట్లు ఇవ్వరా
- బహుజనులారా ఏకంకండి బీఆర్ఎస్ ను ఓడించండి



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కేసీఆర్ అసెంబ్లీ అభ్యర్థులను ప్రకటించాక బిఆర్ఎస్ పార్టీలో రాజీనామాల పర్వం మొదలయ్యింది. కొంతమంది ఎమ్మెల్యేలు సీనియర్ నాయకులు బహిరంగంగా కేసిఆర్ పై తిరగబడుతున్నారు కేసీఆర్ ది అధికార రాజకీయమని ప్రజల సేవ పేరుతో అన్ని మోసాలే అని బహటంగా విమర్శిస్తున్నారు. బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగా వాడుకొని బీసీలకు మాత్రం దామాషా ప్రకారం రావలసిన అసెంబ్లీ స్థానాలలో చోటు కల్పించకుండా బిఆర్ఎస్ పార్టీ అన్యాయం చేస్తుందని రాష్ట్ర మాజీ మంత్రి కృష్ణ యాదవ్ అన్నారు. బడుగు బలహీన వర్గాలు అంటే కేసిఆర్ కు అంత చులకన ఎందుకని బీసీ నాయకులను రాజకీయంగా ఎదగనీయకుండా ఒకే సామాజిక వర్గం తెలంగాణ రాష్ట్రంలో ఎదగాలని కుటుంబ పాలను ప్రోత్సహిస్తూ అధికారమంతా తన చేతుల్లో పెట్టుకొని మంత్రులను ఎమ్మెల్యేలను అధికారులను కీలుబొమ్మల ఆడిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తూ అందినంత దోచుకుని దాచుకొని తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్న కేసిఆర్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీకి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి ఈ నెల 30 వ తారీకు బిజెపి పార్టీలో చేరాలని అంబర్ పేట నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు తో చర్చించాక నిర్ణయం తీసుకున్నారు. బీసీలకు అవకాశం ఇవ్వని టిఆర్ఎస్ పార్టీలో న్యాయం జరగదని గత ఎన్నికల్లో బీసీ ఎమ్మెల్యేకు టికెట్ ఇచ్చి గెలిపియమని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించి ఎమ్మెల్యే అభ్యర్థి విజయానికి కృషి చేశానని కానీ పార్టీలో జరుగుతున్న పరిణామాలను నిరంకుశ పాలనను చూస్తుంటే ఇక్కడ బీసీలకు సరైన న్యాయం జరగదని తెలుస్తుందని అన్నారు. బీసీలకు సరైన న్యాయం జరగాలంటే భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యమవుతుందని కృష్ణ యాదవ్ అన్నారు.

# జర్నలిస్టుల పోరుబాట పట్టినారు

- హక్కుల సాధన కోసం ఏకమవ్వాలి
- పత్రిక స్వేచ్ఛ లేకుంటే స్వతంత్రం లేనట్టే
- జర్నలిస్టు లందరికి అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వని బీఆర్ఎస్ ప్రభుత్వం
- జర్నలిస్టులు ఏకమై బీఆర్ఎస్ పార్టీని ఓడించండి




నిజామాబాద్ (ప్రశ్న న్యూస్) అక్రిడెషన్ కార్డ నొటిఫికెషన్ పడి సమాచారం గడిచిపోయిన ఇప్పటివరకు చాలామందికి అక్రిడేషన్ కార్డులు ఇవ్వకుండా కేసీఆర్ ప్రభుత్వం జర్నలిస్టులను చాలా ఇబ్బంది పెడుతుందని హెల్త్ కార్డులు ఇచ్చినవారికి వాటిని అమలు పరచాలి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సీనియర్ జర్నలిస్టు డి. ఎల్. యన్. చారి. డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట శుక్రవారం చేపట్టిన రిలే నిరాహార దీక్ష విజయవంతమైంది. ఈ సందర్భంగా డి.ఎల్.యన్. చారి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో భావ ప్రకటన స్వేచ్ఛ కీలకమైంది అని జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులను వెంటనే రెన్యువల్ చేయాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండాలని అన్నారు. నిజామాబాద్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాల నుంచి జర్నలిస్టులు ధర్నాకు తరలివచ్చారు. సుమారు 5 గంటల పాటు జరిగిన ధర్నా కార్యక్రమానికి నిజామాబాద్, వివిధ సంఘ నాయకులు, సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాండు, శ్రీకాంత్, సుశీల్ కుమార్, గంగ కొమురయ్య, ఉస్మాన్ అలీ, జర్నలిస్ట్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ ప్రజలు లాస్యను గెలిపించాలి: శ్రీనివాస్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కంటోన్మెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా లాస్య ను ప్రకటించడం హర్షణీయం అని సామాజిక కార్యకర్త, ప్రముఖ బిల్డర్ శ్రీనివాస్(వాసు) పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలు సాయన్న సేవలు మరవకుండా లాస్యని గెలిపించాలని అయన విజ్ఞప్తి చేశారు. సాయన్న తన రాజకీయ జీవితంలో ఎంతో మందికి ఆపద్బాంధవుడులా నిలిచాడని గుర్తు చేశారు. అదే తరహాలో ఆయన కుమార్తె లాస్య కూడా ప్రజాసేవలో తన తండ్రిని మైమరపించే సేవలు చేసి ప్రజలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు.

# తెలంగాణలో మళ్లీ వర్షాలు..

- పలు జిల్లాలకు నేడు ఎల్లో అలర్ట్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్): తెలంగాణలో వాతావరణం మారనుంది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రాబోయే మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. మరి కొన్ని ప్రాంతాల్లో పొడి వాతావరణం ఉంటుందని అంచనా వేసింది. ఈ నెల 28 నుంచి సెప్టెంబర్ 2 మధ్య వర్షాలకు విరామం ఉంటుందని అంచనా వేసింది. అనంతరం సెప్టెంబర్ 3 తర్వాత రాష్ట్రంలో మళ్లీ ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నది.

# జిహెచ్ఎంసిలో పాలన పడకేసిందా.?

## అవినీతి అక్రమాలు రాజమేలుతున్నాయా.?

- అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు
- అధికారుల కనుసైగల్లో పేక ముక్కల నిర్మిస్తున్న అక్రమ కట్టడాలు
- అక్రమ నిర్మాణాల వెనుక అధికారుల వాటా ఎంత.?
- జోనల్ కమిషనర్ కు ఈ నిర్మాణాలు కనపడవా.?
- లంచాలు తీసుకొని నోటీసులు చర్యలు మరిచిపోయారా.?
- సికింద్రాబాద్ సర్కిల్‌లో టీఎస్ బిపాస్ చట్టం చెత్తగుట్ట దాఖలైనా.?







**తార్నాక(ప్రశ్న న్యూస్)** కొత్త కమిషనర్ రోనాల్డ్ రోస్ రాకతో జిహెచ్ఎంసి పరిధిలో అక్రమాలకు అవినీతికి చెక్ పడుతుందని చాలామంది కలలు కన్నారు. కానీ కమిషనర్ పరిపాలన చూస్తే ప్రజలు కన్నా కలలు పగటి కలలని తెలిసిపోయింది జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ అసలు వేటి పైన స్పందిస్తున్నారు వీటి పైన స్పందించడం లేదు ఆయనకు మంత్రి కేటీఆర్ కు తప్ప ప్రజలకు ఎవరికీ అర్థం కాకుండా పోయింది. కమిషనర్ స్థాయి అధికారి ఎంత విధుల పట్ల అంకితభావం ఉండాలి కానీ జిహెచ్ఎంసి కమిషనర్ పదవి ఎలాంటిదో కానీ ఎంత స్టిట్ ఆఫీసర్ వచ్చినా కూడా అవినీతిని అక్రమాలను కట్టడి చేయలేకపోగా చూసి చూడనట్లు వదిలేస్తూ వాళ్ల పేరుకు మచ్చ తెచ్చుకుంటున్నారు. అవినీతి, అక్రమాలపై మున్సిపల్ కమిషనర్ కు వాట్సాప్ ద్వారా తెలిపిన ట్విట్టర్లో పెట్టిన ఫిర్యాదులు చేసిన కానీ ఎలాంటి స్పందన లేదు అంటే పాలన పడకేసిందనే కదా అర్థం అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎవరి కావాల్సింది వాళ్లకు లభిస్తుంటే ఎందుకు కఠినంగా వ్యవహరిస్తారు డబ్బుకు లోకం దాసోహం అది పేదైనా, రాజైనా. నార్త్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న అధికారులకు కనబడుతున్న నిర్మాణాలపై చర్యలు చేపట్టకపోవడం వెనకాల అధికారులకు సొమ్ములు ముడితే అక్రమ నిర్మాణాలు కనపడవా.? అక్రమ నిర్మాణాలు లేనిదే అధికారులకు జేబులు నిండవా.? ప్రభుత్వము లక్షల్లో అధికారులకు జీతాలు, ఏసీ కార్లు, ఏసి ఆఫీసులు ఇస్తున్న అడ్డదారి సంపాదనే వీరికి ఆనందమా.? గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కి భారీగా గండి కొడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్న చర్యలు తీసుకోకపోవడం వెనకాల మతలబు ఏమిటో.? అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులకు అధికారులకు ఫిర్యాదు చేసిన చూసీ చూడనట్టు పట్టించుకోకుండా ఉంటున్నారంటే వీరికి కావలసినంత డబ్బులు ముట్టాయా.? ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఉన్నతాధికారులు అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలోని అడ్డగుట్ట సీతాఫలమండి తార్నాక డివిజన్లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది ముందుగానే లంచాలు తీసుకొని రెండు నోటీసులు ఇచ్చి కూడా కూల్చివేతలు చేయకపోవడం వల్ల అవినీతికి నిదర్శనంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పక్కింటి నెంబర్ 12-1-1457/8, శేష పహాడ్ లో పక్కింటి నెంబర్ 12-1-1150, లాలాపేట లక్ష్మీ నగర్ లో పక్కింటి నెంబర్ 12-1-1353/ఏ/1 అక్రమ నిర్మాణాలు జరుగుతున్న రెండు నోటీసులు జారీ చేసి ఇప్పటివరకు కుల్చివేతలు చేయకుండా మౌనం వహించడం వెనుక లంచలే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. దినపత్రికల్లో కథనాలు రాసిన అధికారులు పట్టించుకోరా.? మరి అక్రమ నిర్మాణాలను ఆపేదెవరు.? అధికారులపై చర్యలు తీసుకునేది ఎవరు.? గ్రేటర్ హైదరాబాదులో ప్రతి సర్కిల్లో ఇలాంటి అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులందరూ కుమ్మక్కై ఈ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారా.? అంటే జిహెచ్ఎంసిలో పరిపాలన కనుమరుగ అయిపోయిందా.? లేక అవినీతి అధికారులు ఎక్కువయ్యారా.? ఉన్నత అధికారులు కూడా అవినీతికి అక్రమాలకు పాల్పడితే ఇక చర్యలు తీసుకునేది ఎవరో మంత్రి కేటీఆర్ కె తెలియాలి. మంత్రి కేటీఆర్ ఉన్నతాధికారులు అక్రమ నిర్మాణాలు చేపట్టే వారిపై కేసులు నమోదు చేసి నిర్మాణాలను చేపట్టకుండా ఆపాలని ఆదేశాలు జారీ చేసిన టౌన్ ప్లానింగ్ ఏసిపి, కిందిస్థాయి సిబ్బంది ఇవేవీ పట్టించుకోకుండా వారికి అందిన సొమ్మే మహాభాగ్యమని అక్రమ నిర్మాణాలకు ప్రోత్సహిస్తున్నారని మరి అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు చేపట్టకపోవడం వెనకాల ఉన్న మత్తులబు వారికి కావలసిన అందినాయి కాబట్టే అక్రమ నిర్మాణాలు అధికారులకు కనపడుతలేవా.? కొత్తగా వచ్చిన కమిషనర్ రోనాల్డ్ రోస్ కు ట్విట్టర్లో ఫిర్యాదు చేసిన ఆ ఫిర్యాదుకు సరైన సమాధానం లేక కమిషనర్ స్థాయి అధికారి కూడా స్పందించకుండా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారా అన్నట్టుగా ఆ నిర్మాణాలపై చర్యలు చర్యలు తీసుకోకుండా ఉన్నత అధికారులు కమిషనర్ మౌనం వహించడం దేనికి అర్థమో వాళ్ళకే తెలియాలి. కూల్చివేతలు చేపట్టాలని అధికారులకు ఆదేశం ఇవ్వకపోవడం ఉన్నతాధికారులు అందరూ కలిసి ఈ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారా.? ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని అధికారుల జేబుల్లో వేసుకొని దర్జాగా అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్న అధికారులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్ స్పందిస్తారో లేక మా స్థాయికి ఇవన్నీ మామూలే అని వదిలేస్తారు వేచి చూడాలి.



# జర్నలిస్టుల హక్కులను కాపాడుకుందాం

- అక్షర రూపం దాల్చిన ఒక సిరా చుక్కలక్ష మెదళ్ళకు కదలిక
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో మీడియా గొంతు నొక్కేస్తున్నారు
- అక్రిడిటేషన్ కమిటీల తీరుపై పలువురు ఫైర్
- పదో తరగతి ఫెయిల్ అయిన వాళ్లకు అక్రిడేషన్ కార్డులు
- జర్నలిస్టులపై ఎన్నాళ్లీ వివక్ష-పట్టించుకోని అధికారులు
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రిడిటేషన్ అంగడి సరుకా.?
- కలమే గళం విప్పిన వేళ




**నిజాంబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రజల గొంతుకైనా మీడియాపై ఉక్కు పాదం మోపితే సహించేది లేదంటూ తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీ జె ఎస్ ఎస్ నాయకులు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రిడిటేషన్ జారీ విషయంలో నిజమైన జర్నలిస్టులకు భారీగా నష్టం జరిగిందని, జర్నలిస్టుల ఆత్మగౌరవమైన అక్రిడిటేషన్ కార్డులను, పత్రికలకు, వార్తలకు సంబంధం లేని వారికి అక్రిడిటేషన్లు జారీ చేశారని అన్నారు. కనీస చదువు లేని వారికి సైతం ఇవ్వడం వలన అక్రిడేషన్ కమిటీ లు అబాసు పాలు అవుతున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఫీల్డ్ లో ఉండి ప్రతిరోజు వార్తలు రాసేవారికి కావాలని ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. మీడియా అంటే ప్రజా సమస్యలపై పోరాడే పదునైన ఆయుధం. కూరగాయలు పాత ఇనుప సామాన్, బస్టాండ్ లో ఐస్ క్రీమ్, అరటి పండ్లు అమ్మే వాళ్ళకి, పాత పుస్తకాలు అమ్మే వారికి,మిర్చి బండి వ్యాపారులకు తెలంగాణ రాష్ట్రంలో, నిజామాబాదులో కార్డులు ఇస్తున్నారని, వీళ్ళు విలేకరులు కానే కాదు. అయిన వారికి అక్రిడిటేషన్ కార్డు మంజూరు కి డి పి ఆర్ ఓ ఓకే చెప్పారని, అంతే కాకుండా తెలంగాణలో కొంతమంది అక్రిడేషన్ కమిటీ సభ్యులు సభ్యులు కొడుకులకు, బావలకు, బావమరిదిలకు, బంధువులకు అక్రిడిటేషన్ ఇచ్చారని, జిల్లాలో ముక్కుసూటిగా మాట్లాడే విలేకరుల పేర్లను తొలగిస్తున్నారని పత్రికల విలేకరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇదే సమస్య ఉన్నప్పటికీ నేడు ఏ విలేకరులు అయితే ముక్కుసూటిగా మాట్లాడి ఉన్నది ఉన్నట్లు చర్చిస్తారో వారి పేర్లను అక్రిడిటేషన్ జాబితా నుంచి కావాలని తొలగించడంతో ఈ విషయాలు బయటకు వచ్చాయి. అర్హులైన వారికి అక్రిడిటేషన్ రాకుండా, డబ్బులు పెట్టిన వారికీ అక్రిడిటేషన్ వచ్చే అవకాశాలు ఉండడంతోపాటు వాళ్లకి భారీగా జారీ చేశారని జర్నలిజం చేసిన వాళ్లకు కూడా అక్రిడేషన్ కార్డు ఇవ్వని దుస్థితి నెలకొందన్నారు. భారత రాజ్యాంగంలో నాలుగో మూల స్తంభమైన జర్నలిజం ఆబాసు పాలవుతోంది. ప్రభుత్వం జర్నలిస్టులకు మంజూరు చేసే అక్రిడిటేషన్ కార్డులు బహిరంగంగా అమ్ముడుపోతున్నాయి అనే విమర్శలు వినిపిస్తున్నాయి. అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారదులుగా ఉండి విలువైన సమాచారాన్ని నిస్వార్థంగా ప్రజలకు చేరవేసే నిజమైన జర్నలిస్టులకు కెసిఆర్ ప్రభుత్వంలో తీవ్ర అన్యాయం జరుగుతోంది. జర్నలిజం లో ఎలాంటి అనుభవం లేకుండా ప్రభుత్వ రాయితీని పొందేందుకు కొందరు కొన్ని పత్రిక యజమాన్యాలకు డబ్బులు చెల్లించి అక్రిడిటేషన్ కార్డులు పొందుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిజామాబాద్ జిల్లా, రంగారెడ్డి లో దారుణంగా మారింది. అక్రిడిటేషన్ కమిటీ ఆగడాలు, వాస్తవాలు రాస్తే నీకు అక్రిడేషన్ రాకుండా చూస్తాం అని చెప్పడం బాధాకరం. తెలంగాణ వ్యాప్తంగా అక్రిడిటేషన్ కమిటీల పేరుతో కమిటీ నాయకులు, వాళ్ళ యూనియన్లకు సంబంధించిన వారికి ఎలాంటి విద్యార్హతలు లేకున్నా కనీసం పదవ తరగతి పాస్ కాని వారికి సైతం, అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయిస్తున్నారు. అక్రిడిటేషన్ కమిటీ పేరుతో కొంతమంది మూరు?లు అడ్డుకుంటున్నారు. వీళ్లు నిజమైన జర్నలిస్టుల మూరు?లా.? అక్రిడిటేషన్ ఇవ్వకుండా అడ్డుకోవడం చూస్తుంటే మీ విజ్ఞత ఎంత హీనంగా మారిందో అర్థం చేసుకోవచ్చు అని జర్నలిస్టు లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవాలను, అవినీతి అక్రమాలను వెలుగులోకి తెచ్చే నికార్సైన విలేకరులకు అక్రిడిటేషన్ అవసరం లేదు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కమిటీ లో ఉన్న నాయకులకు కొంతమందికి వార్తలు కూడా రాయానికి రాదు కానీ వార్తలు రాసే విలేకరులకు కార్డులను జారీ చేయకుండా నిలిపివేస్తున్నట్లు సమాచారం. ఎలాంటి అర్హతలు లేకుండా కార్డులు పొందిన వాళ్ళకి కోర్టులో ప్రశ్నిస్తామని రాష్ట్ర నాయకులు హెచ్చరించారు. నిజాంబాద్, రంగారెడ్డి జిల్లా డి పి ఆర్ ఓ పై తరచూ ఫిర్యాదులు వస్తున్న ఏమాత్రం మార్పు రాకపోవడం గమనార్హం. అక్రిడిటేషన్ కు రూపాయలు 25 వేల నుండి 35 వేల వరకు వసూలు చేశారని బహిరంగ చర్చ జరుగుతుంది. ఏది ఏమైనప్పటి జర్నలిజంలో నిబద్ధతతో నిజాయితీగా పని చేసే జర్నలిస్టులకు మొండి చేయి ఎదురవుతోంది. జిల్లా స్థాయి అధికారులు క్షున్నంగా ఏంక్వైరి చేసి నిజమైన జర్నలిస్ట్ లకు న్యాయం చేయాలని జర్నలిస్టులు కోరుతున్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్న డిపిఆర్ఓ పద్మా పై చర్యలు ఉండవా.?



నిజాంబాద్ జిల్లా డిపిఆర్ఓ గత ఆరు నెలల నుండి దాదాపుగా ఒకటి రెండు సార్లు మాత్రమే నిజాంబాద్ జిల్లా డి పి ఆర్ ఓ కార్యాలయం వచ్చి వెళ్లినట్లు ఇదే అదనుగా పదవ తరగతి చదివి ఉద్యోగం చేస్తున్న మజీద్ షాడో డి పి ఆర్ ఓ గా చలామణి చేయడం గమనార్హం. నిజాంబాద్, రంగారెడ్డి జిల్లా డిపిఆర్ఓ గా విధులు నిర్వహిస్తున్న పద్మ విధుల పట్ల పూర్తి బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తున్నారని ఎవరైనా జర్నలిస్టులు వివరాలు అడుగుతే వాళ్లపై దురుసుగా మాట్లాడుతూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఈమె విధులు నిర్వహించే కార్యాలయాలలో జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వకుండా అడ్డుకోవడం జీవోల కోసం కనీసం అవగాహన కూడా లేకుండా డి పి ఆర్ ఓ వ్యవహరిస్తున్నారని ప్రభుత్వం ఇచ్చే అక్రిడేషన్ కార్డులను కూడా ఇవ్వకుండా రిపోర్టర్లను తీవ్ర ఇబ్బంది పెట్టడం జరుగుతుందని చాలామంది జర్నలిస్టులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి డి పి ఆర్ ఓ ల వల్ల రిపోర్టర్లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అక్రిడేషన్ కార్డులు కావాలని ఇవ్వడం లేదని రిపోర్టర్లు ఆరోపిస్తున్నారు. వెంటనే ఈ అధికారిని వేరే శాఖలకు బదిలీ చేయాలని రిపోర్టర్లు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా డిపిఆర్ఓ కార్యాలయాలలో అధికారులకు సిబ్బందికి పని లేక ఖాళీగా కూర్చుని సెల్ ఫోన్లు చూస్తూ కాలక్షేపం చేస్తున్నారని ప్రభుత్వానికి అనుమానం ఉంటే పూర్తిస్థాయిలో విచారణ చేపిస్తే చాలామంది ఉద్యోగులు డిపిఆర్ఓ కార్యాలయాలలో ఎలాంటి పనులు లేక ఖాళీగా కాల క్షేమం చేస్తూ ప్రభుత్వ జీతాన్ని హాయిగా పొందుతున్నారు. దీనిపై ఒకసారి కెసిఆర్ ప్రభుత్వం ఆలోచించి డిపిఆర్ఓ కార్యాలయంలో విధులు నిర్వహించే ఉద్యోగుల సంఖ్య భారీగా కుదింపు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588

2లో